




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 26 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 249 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


శ్రీవారి మెట్లు ఎక్కుతూ..

## గుండెపోటుతో డీఎస్పీ మృతి



2లో..

## ఉద్యమం చేశావా? ఉద్యోగం చేశావా?

పోటీ పరీక్షలు రాసినవా? ఇంటర్వ్యూకు పోయినవా?

రాహుల్‌కు యువత ఆశలు, ఆకాంక్షలు తెలుసా?

కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 1,012 ఉద్యోగాలు

బీఆర్ఎస్ హయాంలో ఏటా 16,850 ఉద్యోగాలు

తెలంగాణ కంటే ఎకువ ఉద్యోగాలిచ్చిన రాష్ట్రం ఏదైనా ఉందా?

రాహుల్‌గాంధీకి మంత్రి కే తారకరామారావు సూటి ప్రశ్నలు

**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్లలో 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి, 1,60,083 నియామకాలను పూర్తిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు స్పష్టంచేశారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఈ లెక తప్పు అని నిరూపించగలరా అని శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. తెలంగాణ కంటే ఎకువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందా? అని నిలదీశారు.

కాంగ్రెస్ అధికారం వెలగబెట్టిన పదేండ్లలో (2004-14) తెలంగాణలో భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని? కేవలం 10,116 మాత్రమేనని, ఇదేనా నిరుద్యోగులపై మీ ప్రేమ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి సగటున నింపిన సరారు కొలువులు 16,850 అని,



## రిస్క్ వద్దు.. కారుకే గుద్దు

-కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ పదేండ్లు వెనక్కిపోతుంది

-కరెంటు ఉండదు.. రైతుబంధు రాదు.. పల్లెల్లో కరువు వస్తది

-3 గంటల కరెంటిచ్చుడు మాల్నా?

-ఆ పార్టీని నమ్మి నిండా మోసపోయిన కర్ణాటక ప్రజలు

-కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలే హైకమాండ్

-80 సీట్లతో బీఆర్ఎస్‌దే అధికారం డిసెంబర్ 3 తర్వాత గిరిజనబంధు

-మంగళవారం అకౌంట్లో రైతుబంధు

-పాలకుర్తి, మహబూబాబాద్, జనగామ, ఆలేరు,

-భువనగిరి, నర్సంపేట నియోజకవర్గాల్లోని రోడ్‌షోల్లో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షరం న్యూస్):**

పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అభివృద్ధి మళ్లీ పదేండ్లు వెనక్కిపోతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అన్నారు. కరెంటు ఉండదు, రైతుబంధు రాదు, పల్లెల్లో కరువు తాండవిస్తుంది అని చెప్పారు. ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, బానోత్ శంకర్‌నాయక్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి తరఫున పాలకుర్తి, మహబూబాబాద్,



## చైనాలో నుమోనియా వ్యాప్తి..

### భారతీయ డాక్టర్ల వార్నింగ్



కేరళ మెడికల్ కాలేజీలో తొక్కిసలాట.. నలుగురు

## విద్యార్థుల దుర్మణం..



## కేటీఆర్‌కు ఎన్నికల సంఘం నోటీసు

### నేటి మధ్యాహ్నం వరకు జవాబు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షరం న్యూస్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ప్రభుత్వ భవనమైన టీ వర్క్స్‌లో సమావేశాలు నిర్వహించడం నిబంధనలను ఉల్లంఘించడమేనని నోటీసులో కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాశ్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి నోటీసు జారీ చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలని సీఎం కేసీఆర్‌కు సూచించింది. సభలు, సమావేశాల్లో మాట్లాడే సమయంలో ఎన్నికల నిబంధనలు పాటించాలని అవినాశ్‌కుమార్ కేసీఆర్‌కు సూచించారు.



## ఓటు హక్కును వినియోగించుకోవాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్

గచ్చిబౌలిలో 'ఓటరు చైతన్య 5కే రన్

శేరిలింగంపల్లి, నవంబర్ 25 : కులం, మతం, జాతి, ప్రాంతం వంటి ప్రలోభాలకు గురవ్వకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం గచ్చిబౌలి స్టేడియంలో 'లెట్స్ ఓట్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఓటరు చైతన్య అవగాహన 5కే రన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిలతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.



ఖర్చంతా మాదే..

## ప్లీజ్ వచ్చి ఓటేయండి

-ఓట్ల కోసం ప్రాధేయపడుతున్న అభ్యర్థులు

-ఇతర ప్రాంతాల్లోని ఉన్నవారికి ప్రత్యేక బస్సులు

2లో..

-హైదరాబాద్ శివారు కాలనీల్లో ఆత్మీయ సమ్మేళనాలు




విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదంపై

## వీడిన మిస్టరీ

ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షరం న్యూస్):** విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్ని ప్రమాదం కేసు మిస్టరీ వీడింది. ఈ కేసులో వాసుపల్లి నాని, అతడి మామ సత్యంను అరెస్ట్ చేసినట్టు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ తెలిపారు. వాసుపల్లి నానితో పాటు అతడి మామ సత్యం ప్రమాదానికి అసలు కారణమని తేల్చారు. వాసుపల్లి నాని అక్కడ కుక్ కాగా.. సత్యం వాచ్‌మన్‌గా పనిచేస్తుంటారని పేర్కొన్నారు.

మిగతా 2లో..



# ఉద్యమం చేశావా? ఉద్యోగం చేశావా?

కాం గ్రెస్ హయాంలో (2004-14) ఏటా ఇచ్చింది కేవలం 1,012 ఉద్యోగాలు మాత్రమేనని వివరించారు.

ఇదీ కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌కు ఉన్న తేడా! మీరొచ్చి మాకు సుద్దు లు చెబితే ఎట్లా? అని రాహుల్‌గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. జీవితంలో ఎప్పుడైనా ఉద్యమం చేశావా? ఉద్యోగం చేశావా? యువత ఆశలు, ఆకాంక్షలు తెలుసా? పోటీ పరీక్షలు రాసినవా? ఇంటర్వ్యూకు వెళ్లినవా? ఉద్యోగార్థుల ఇబ్బందులు ఏమన్నా నీకు అర్థమైతయా? రాహుల్ అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు.
95 శాతం ఉద్యోగాలు స్థానిక బిడ్డలకే దకేలా కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చిన నిబద్ధత మాది! మా కొలువులు మాకే దకాలన్న ఉద్యమస్ఫూర్తిని నిలబెట్టి నియామకాల నినాదాన్ని నిజం చేసిన వాస్తవాన్ని కాదనగలరా?
1972లో సుప్రీంకోర్టు ముల్కీ నిబంధలను సమర్థిస్తూ తీర్పు ఇస్తే.. పార్లమెంట్‌లో చట్టంచేసి ముల్కీ రూల్స్‌ను రద్దుచేసి.. తెలంగాణ స్థానికత హకులకు సమాధికట్టింది మీ కాంగ్రెస్ పార్టీ కాదా?
ఆరు సూత్రాలు.. 610 జీవోలు.. గిర్‌గ్లానీ నివేదకలు తుంగలో తొకి.. హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా మార్చేసి.. నాన్ లోకల్ కోటాలు పెట్టి.. తెలంగాణ యువతకు దకాల్సిన కొలువులను కొల్లగొట్టి తీరని అన్యాయం చేసిన ద్రోహులు మీరు కాదా?
మీ పనికిమాలిన పాలనలో ఉపాధిలేక.. ఉద్యోగాల్లేక నిరాశాతో తెలంగాణ యువత తుపాకులు చేతబట్టి అడవిబాటపట్టి నక్సలైట్లలో చేరింది నిజమా? కాదా?
వేలమంది యువకులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపి.. ఎన్‌కౌంటర్ల పేరుతో నిత్యం నెత్తుటేర్లు పారించిన కరశ పాలన మీది కాదా?
మీ కాలంలో ఏపీపీఎస్సీ అక్రమాలకు అడ్డాగా మారి.. అంగట్లో బేరంపెట్టి కొలువులను అమ్ముకోలేదా? ప్రాంతీయ వివక్షతో.. ఇంటర్వ్యూల ముసుగులో తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాకుండా చేసింది నిజం కాదా?
1952లో నాన్ ముల్కీ గోబ్యాక్.. ఇండ్లీ సాంబార్ గో బ్యాక్ అని నినదించిన విద్యార్థులపై తూటాలు పేల్చి.. ఏడుగురు తెలంగాణ ముద్దు బిడ్డలను చంపిన దుర్మార్గులు.. దోషులు మీరు కాదా?
1969లో జై తెలంగాణ అని నినదించిన 369 మంది యువకిశోరాల గుండెల్లో తుపాకిగుండ్లు దించి పొట్టనపెట్టుకున్న నరహంతకులు మీరు కాదా?
2004లో తెలంగాణకు ఇచ్చిన మాట తప్పి.. పదేండ్లు కాలయాపన చేసి వందల మంది యువతీయువకుల ఆత్మబలిదానాలకు కారణం మీరు కాదా? సోనియగాంధీ బలిదేవత అని మీ పీసీసీ ప్రెసిడెంటే చెప్పింది అబద్ధమా?
కర్ణాటకలో 100 రోజుల్లో 2.50 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామన్న మీ ప్రగల్భాలు ఏమయ్యాయి? ఆరు నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెపుతారా? వాగ్దానం చేసి యువతను వంచించలేదా?
కాంగ్రెస్ రాజ్యమేలుతున్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉద్యోగాల భర్తీ హామీని మరిచి.. నిరుద్యోగులను నిండా ముంచింది నిజం కాదా? మీరు ప్రకటించిన పసలేని జాబ్ క్యాలెండర్ ఒక పచ్చి మోసం కాదా? ఎన్నికల కోడ్ అమలులో ఉండే 2024 మార్చి.. ఏప్రిల్.. మే నెలల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు ఎలా సాధ్యం? యువతను మభ్యపెట్టి నాలుగు ఓట్లు వేయించుకునే నాటకం తప్ప చిత్తశుద్ధి ఏమైనా కనిపిస్తున్నదా? అని రాహుల్‌ను ఉద్దేశించి కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

# రిస్క్ వద్దు.. కారుకే గుద్దు

జనగామ నియోజకవర్గంలోని మద్దూరు, బచ్చన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం, భువనగిరి, వరంగల్ జిల్లా నెక్కొండ రోడ్‌షోల్లో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. 'కాంగ్రెస్‌ను చూసి జాలిపడి, కరిగిపోయి ఆ పార్టీకి ఓటేయొద్దు. రిస్క్ వద్దే వద్దు. కారుకే ఓటు గుద్దు' అని ప్రజలకు హితవు చెప్పారు. నాటి, నేటి పరిస్థితులను బేరీజు వేసుకోవాలని, కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల వాళ్లకు ఉపాధి కల్పించే స్థాయికి చేరామని గుర్తుచేశారు.

24 గంటల కరెంటిచ్చే బీఆర్ఎస్ కావాలా? 3 గంటల కాంగ్రెస్ కావాలా?
ప్రియాంకగాంధీ చెల్లని రూపాయి
చెల్లని రూపాయి వంటి ప్రియాంక గాంధీ తెలంగాణకు వచ్చి ఎన్నికల ప్రచారం చేస్తున్నారని మంత్రి హరీశ్ విమర్శించారు. తన సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో ఆమె 403 సీట్లలో ప్రచారం చేస్తే 3 సీట్లే కాంగ్రెస్ గెలిచిందని ఎద్దేవా చేశారు అక్కడ ప్రజలు పనికిరావని ప్రియాంకను ఛీదరించుకుంటే, ఇక్కడకు వచ్చి తెలంగాణ ప్రజల చెవిలో పూలు పెడుతున్నారని మండిపడ్డారు.

రైతులు బిచ్చగాళ్లు అన్న రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్, బీజేపీ ఝూటా మాటలు నమ్మవద్దని, ఆ పార్టీలకు ఢిల్లీ హైకమాండ్ అయితే కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలే హైకమాండ్ అని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్‌లో ఓడినోడు నేనే సీఎం అంటడు. గెలిచినోడు నేనే సీఎం అంటడు. ఇలాంటి కాంగ్రెస్ చేతికి రాష్ట్రాన్ని అప్పగించి రిస్క్ తీసుకుందామా?' అని ప్రజలను అడిగారు.

ఈ గడ్డ మీద పుట్టిన బీఆర్ఎస్ కావాల్నా? ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాల్నా? కేసీఆర్‌ను శాసించేది, బీఆర్ఎస్ పార్టీని నడిపేది తెలంగాణ ప్రజలే

%--% హరీశ్‌రావు
కర్ణాటక ప్రజలు ఆగమైతుండ్రు
కర్ణాటకలో కాంగ్రెస్‌ను నమ్మి గెలిపిస్తే ఇప్పుడు అక్కడి ప్రజలు ఆగమైతండ్రని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఇప్పుడు సమస్య వచ్చి ఎవరిని అడగాలో తెలియక పరేషాన్ అవుతున్నారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ బండారాన్ని అక్కడి రైతులే స్వయంగా తెలంగాణకు వచ్చి బయట పెడుతున్నారని తెలిపారు. కర్ణాటకలో మోసం చేసి అధికారంలోకి వచ్చినట్టే తెలంగాణలోనూ బూటకపు మాటలు చెప్తున్న కాంగ్రెస్ నమ్మి ఓటేస్తే ఆగం అవుతామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డికి ఏ విషయం మీదా పూర్తి అవగాహన ఉండదని విమర్శించారు. కుట్రలు, కుతంత్రాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ లాంటి కాంగ్రెస్.. సోషల్ మీడియాలో బోగస్ ప్రచారం చేస్తూ అధికారంలోకి వచ్చేందుకు అడ్డదార్లు తొక్కుతున్నదని ఆరోపించారు.
కాంగ్రెసోళ్లు కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు అని చెప్పి ఉన్న గోసి ఊడపీకిర్రు. వాళ్లను నమ్మితే మోసపోతం, పాపమంటే గోస పడ్తం. కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాల్నా?

లంబాడీల కల నెరవేర్చాం
గతంలో తండాలను గ్రామపంచాయతీలు చేస్తమని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని, దీనిపై ఎల్‌హెచ్‌పీఎస్ వాళ్లు ఏండ్ల తరబడి కొట్లాడితే పట్టించుకోలేదని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్‌ను అమలుచేసి లంబాడీల కలను నెరవేర్చారని వెల్లడించారు. బీఆర్ఎస్‌కు ఓటేసి మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేస్తే ఈసారి గిరిజన బంధు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 'మానుకోట మట్టికి దండం. మానుకోట రాళ్లకు దండం. మానుకోట యువతకు దండం. మానుకోట దెబ్బతో సమైక్యవాదులు వెనక్కి పరిగెత్తారు. మళ్లీ సమైక్యవాదులు ఒకటై తెలంగాణ మీద దండెత్తడానికి వస్తుండ్రు. వారికి మన మానుకోట దమ్మేంటో చూపించాలి' అని మహబూబాబాద్‌లో అన్నారు. లంబాడీలకు అత్యధిక సీట్లు ఇచ్చింది కేసీఆరేనని, ఎస్సీ, ఎస్టీలకు పది శాతం రిజర్వేషన్ ఇచ్చారని గుర్తుచేశారు.

కాంగ్రెస్ నేతలు 3 గంటల కరెంట్ చాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని రేవంత్ ఉచిత సలహాలు ఇస్తున్నరు. ఆయన తుపాకీ రాముడు, పాగల్

టకసీఆర్ అంటేనే నమ్మకం
'చావునోట్ల తలపెట్టి..కేంద్రం మెడలు వచ్చి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్‌కు, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డికి ఎక్కడైనా పోలిక ఉన్నదా? ఇద్దరి మధ్య నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది' అని మంత్రి హరీశ్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి ధ్యాస తప్ప మరోటి లేని కేసీఆర్ మాటంటే ప్రజలకు నమ్మకం, ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై విశ్వాసం, వచ్చే ఐదేండ్లలో అమలు చేయబోయే ఎన్నికల మ్యానిఫెస్టో పథకాలపై భరోసా ఉన్నదని చెప్పారు.

చిన్న పిల్లలాంటి తెలంగాణ కేసీఆర్ చేతిలో ఉంటేనే సురక్షితం
'బీఆర్ఎస్ సభలకు జనమే జనం.. కాంగ్రెస్, బీజేపీ సభలు వెలవెలపోతున్నాయి. ఖాళీ కుర్చీలు పెట్టుకుని ఉపన్యాసాలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటు. కానీ, బీఆర్ఎస్ మీటింగుల్లో చోటు దొరకని పరిస్థితి. బీఆర్ఎస్ పార్టీకి ఇసుక వేస్తే రాలనంత జనం తరలివస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీల జాతీయ నాయకుల సభలకు జనం లేక ఖాళీ కుర్చీలకు తమ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు' అని హరీశ్ ఎద్దేవా చేశారు.
ఛత్తీస్‌గఢ్ నుంచి మొగోళ్లు వచ్చి గుత్తకు మాట్లాడి వరి నాట్లు వేస్తున్నరు. భవిష్యత్తు గురించి రాసిన బ్రహ్మం గారు కూడా మొగోళ్లు నాట్లేస్తరని ఊహించలేదు. కాలాన్ని మన కేసీఆర్ ఎంతగా తిరగ రాసిండో ప్రజలు గమనించాలి.

బీఆర్ఎస్‌కు 80 సీట్లు పక్కా
అన్ని సర్వే ఫలితాలు బీఆర్ఎస్‌వైపు ఉన్నాయని, 80 సీట్లతో మరోసారి అధికారంలోకి రాబోతుందని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయ్యాక మిగతా పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. కాగా, మంగళవారం నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని తెలిపారు. వాళ్ల ఫోన్లకు టింగ్ టింగ్‌మని మెసేజ్‌లు వస్తాయని అన్నారు. పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలతో రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చిన బీఆర్ఎస్‌కే ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడోసారి అధికారం చేపట్టాక కేసీఆర్ భరోసా పథకాలను అమలు చేస్తామని వెల్లడించారు. కేసీఆర్ మంచి పాడిబర్రె లెక్క ఉన్నారని, తెలంగాణలో అందరం బాగుపడుతున్నామని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ అంటే మోసం.. బీఆర్ఎస్ అంటే నమ్మకం

కార్యక్రమాల్లో మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ బొడెకుంటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, జడ్పీ చైర్మన్లు ఎలిమినేటి సందీప్‌రెడ్డి, పాగాల సంపత్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ జాటోత్ రమేశ్ నాయక్, జడ్పీటీసీ లావుద్య సరోజహరికిషన్, సొసైటీ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, బీఆర్ఎస్ నేతలు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, సంగని సూరయ్య, కొమ్ము రమేశ్‌యాదవ్, పీపీ షేక్ అబ్దుల్‌నభి, తాటిపెల్లి శివకుమార్, చల్లా చెన్నకేశవరెడ్డి, గుంటుక సోమయ్య, సూరం రాజిరెడ్డి, మాదాసురవి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే దివ్యాంగులకు పెద్ద పీట

## బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్, నవంబర్ 25**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ హయాంలోనే దివ్యాంగులకు పెద్దపీట వేసిందని హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని వెంకట సాయి గార్డెన్ లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా దివ్యాంగుల కోసం ఆలోచించిన ప్రభుత్వం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల కోసం ఆలోచించి దేశంలోనే ఎక్కడ లేని విధంగా 4,000 పెన్షన్ ఇస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగులు 50 రూపాయల పింఛన్ల కోసం నానా కష్టాలు పడ్డారని, కానీ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4000 రూపాయలు పింఛన్ తీసుకోవడం ద్వారా సరైన న్యాయం జరిగిందని మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పింఛను 6000 రూపాయలు పెంచనున్నారని, దివ్యాంగులకు ఒక ఆసరాగా నిలుస్తూ వారి బాగోగుల కోసం తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే పెన్షన్ ని 6000 చేస్తామని గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెన్షన్ పెంచుతున్నామని, సౌభాగ్య లక్ష్మి పేరుతో అర్హులైన మహిళలందరికీ ప్రతినెల 3000 అందిస్తామని అన్నారు. దీంతో పాటు గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం 400 కి అందించనున్నామని ఆయన అన్నారు. తాము అడగకుండా తమ బాధలను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ తమ పింఛన్లను మొదలు



1500 ఆ తర్వాత 3000 తర్వాత 4000 మళ్లీ అధికారంలోకి వస్తే 6000గా మార్చనున్నారు అన్న విషయం దివ్యాంగులు మర్చిపోరని అందుకే తమ ఓట్లన్నీ గంపగుత్తగా టిఆర్ఎస్ పార్టీకి వేస్తామని దివ్యాంగుల ఐక్యవేదిక నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి, వర్దినేని రవీందర్ రావు, ములుగురి ప్రభాకర్, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, పూర్ణ చందర్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పావని గౌడ్,దివ్యాంగుల సంఘ నాయకులు రాజిరెడ్డి, నారాయణరెడ్డి, రాజు, సౌజన్య, లతా రెడ్డి, లక్ష్మణమూర్తి, సమ్మయ్య, డిష్ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న బీజేపీ

**హుజురాబాద్, నవంబర్ 25**

బీజేపీ ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని, ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని బిజెపి అభ్యర్థులందరినీ ప్రజలు చిత్తుగా ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని అన్నారు. బిజెపి మేనిఫెస్టో మోసపూరితమైనదని, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్న విషయాన్ని రైతులు ఇంకా మర్చిపోలేదని ఆయన అన్నారు. 29 చట్టాలను 4 లేబర్ కోడులుగా చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 2021 లో జరపాల్సిన జనాభా లెక్కల సేకరణను వాయిదా వేయడమే కాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల గణనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. 2014లో ఆకలి సూచికలో 125 దేశాల్లో 104వ దేశంగా ఉన్న భారతందేశం నేడు 111వ స్థానానికి దిగజారిందని పేర్కొన్నారు. దేశంలో పెద్ద ఎత్తున పేదలు ఆకలికి అలమటిస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందని, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను వారి ఖాతాలో వేసుకుని ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్యపెట్టడానికి తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ నాయకులు గుండేటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ప్రాముఖ్యత కలిగినదన్నారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఓటు పాముఖ్యతను గుర్తించి అర్హులైన అందరూ ఎన్నికల్లో ఓటు వేసేలా చైతన్యపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 30వ తేదీన ఎన్నికల సెలవు ఇంట్లో ఉండేందుకు కాదని, బయటకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకని సూచించారు. స్వచ్ఛందంగా ఓటు వేసి మనందరం దేశం పట్ల ప్రేమ, అభిమానం చాటుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అన్నారు. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బాధ్యతాయుత పౌరులుగా యువతీయువకులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. లెట్స్ ఓట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వివిధ ఐటీ సంస్థల ఉద్యోగులు, పలు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చైనాలో న్యుమోనియా వ్యాప్తి..

న్యూఢిల్లీ: చైనాలో రోజు రోజుకూ హెచ్9ఎన్2 కేసులు పెరుగుతున్నాయి. పిల్లల్లో నుమోనియా లక్షణాల తీవ్రంగా కనిపిస్తున్నాయి. దీంతో చైనాలో కొంత ఆందోళన మొదలైంది. అయితే ఈ నేపథ్యంలో భారతీయ డాక్టర్లు వార్నింగ్ ఇస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. రోటీగానే చేసే స్వచ్ఛతను ఫాలో అవ్వాలన్నారు. ఎవరికైనా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ సోకితే వాళ్లు తక్షణమే ఇతరులకు దూరంగా ఉండాలని సూచన చేశారు. వైరల్ కేసులు తొందరగా వ్యాపిస్తాయి కాబట్టి, వ్యాధి సోకిన వారికి దూరంగా ఉండాలని డాక్టర్ శుక్లా తెలిపారు.

ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందని, వీలైతే ఎన్95, ఎన్99 మాస్కలను వాడాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు చేతుల్లో కడుక్కోవాలని, ఆరోగ్యకరమైన విధానాలను పాటించాలని డాక్టర్ శుక్లా తెలిపారు. స్కూల్‌కు వెళ్లే పిల్లల విషయంలో శ్రద్ధగా ఉండాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే పిల్లల్ని స్కూళ్లకు పంపవద్దు అని సూచించారు. శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్న పిల్లల సంఖ్య చైనాలో పెరుగుతోందని శుక్లా తెలిపారు.

చైనాలో పరిస్థితి కొంత డిస్టర్బింగ్‌గా ఉందని, తమకు ఉన్న సమాచారం మేరకు రోజుకు 1200 మంది పిల్లలకు నుమోనియా లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. కోవిడ్, కఠిన లాక్‌డౌన్ వల్ల సాధారణ ప్రజల్లో ఇమ్యూనిటీపై ప్రభావం చూపిందని, దాని వల్లే కేసులుఎక్కువగా కనిపిస్తున్నట్లు చెప్పారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల కేసులు పెరుగుతున్నట్లు డాక్టర్ శక్లా చెప్పారు.

## కేరళ మెడికల్ కాలేజీలో తొక్కిసలాట.. నలుగురు

# విద్యార్థుల దుర్మణం..

కేరళలోని కోచ్చిలోని కుసాట్ యూనివర్సిటీ కాలేజీలో జరిగిన ఓ కన్సర్ట్ విషాదం మిగిల్చింది. ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో నలుగురు విద్యార్థులు మరణించారు. పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీనా జార్జి ఈ సంగతి ధ్రువీకరించారు. కలామస్సెరీ మెడికల్ కాలేజీలో ఈ ఘటన చోటు చేసుకున్నది.

క్యాంపస్ లోని ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో నిఖితా గాంధీ అనే సంగీత దర్శకుడు ఈ కన్సర్ట్ నిర్వహించారు. ఈ కన్సర్ట్ నిర్వహణకు కలామస్సెరీ మెడికల్ కాలేజీ యాజమాన్యమే ఏర్పాట్లు చేసిందని మంత్రి వీనా జార్జి
తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఖర్చంతా మాదే..

# ప్లీజ్ వచ్చి ఓటేయండి

**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల హడావుడి పెరిగిపోతున్నది. ఈసారి ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదని అన్ని పార్టీల నేతలు తెగ తంటాలు పడుతున్నారు. తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉండి జీవనోపాధి కోసమో లేక వేరే అవసరాల కోసమో ప్రాంతాలకు వెళ్లిన వారిని వెనక్కి రప్పించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. వారికి ఫోన్లు చేసి తమకు ఓటు వేసేందుకు రావాలని పిలుస్తున్నారు. అందుకయ్యే ఖర్చులన్నీ తామే భరిస్తామని ప్రాధేయపడుతున్నారు. పలు నియోజకవర్గాల అభ్యర్థులు ఏకంగా వాహనాలను పెట్టి చెన్నై, ముంబై, షోలాపూర్ లాంటి దూరప్రాంతాలకు వలస వెళ్లినవారిని రప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు.
మరికొందరు అభ్యర్థులు ఈ పనిని తమ అనుచరులకు అప్పగించి ఓట్ల కోసం ఫాలోఅప్ చేస్తున్నారు. దీంతో ఎవరికి ఓకే చెప్పాలో తెలియక ఆయా ఓటర్లు సతమతమవుతున్నారు. మరోవైపు నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లోని నియోజకవర్గాల అభ్యర్థులు ఓట్ల కోసం హైదరాబాద్‌లోని కాలనీల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిన్నారు. ఆయా జిల్లాకు చెందిన ఎంతో మంది ప్రజలు హైదరాబాద్‌తోపాటు నగర శివారు కాలనీల్లో స్థిరపడటంతో వారి ఓట్ల కోసం పలువురు అభ్యర్థులు ఇప్పటికే ప్రత్యేక బస్సులను బుక్ చేసినట్లు సమాచారం.

## శ్రీవారి మెట్లు ఎక్కుతూ..

# గుండెపోటుతో డీఎస్పీ మృతి

**తెలంగాణ కేసరి హైదరాబాద్, నవంబర్ 25**

తిరుమల శ్రీవారి మెట్ల మార్గంలో గుండెపోటుతో డీఎస్పీ మృతి చెందారు. శనివారం ఉదయం 1,805 మెట్టు దగ్గర ఇంటెలిజెన్స్ డీఎస్పీ కృపాకర్ (59) కుప్పకూలారు.దీంతో డీఎస్పీని దవాఖానకు తరలించేలోపే మృతి చెందారు. ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి భద్రతా విధుల నిమిత్తం.. కృపాకర్ తిరుమలకు వచ్చినట్టు అధికారులు తెలిపారు. కృపాకర్ స్వస్థలం విజయవాడ సమీపంలోని పోరంకి కాగా.. ఘటనపై ఆయన కుటుంబసభ్యులకు అధికారులు సమాచారం ఇచ్చారు.

## విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదంపై

# వీడిన మిస్టరీ

ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు వీరిద్దరూ అల్లిపల్లి వెంకటేశ్‌కు చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి చేప ఫ్రై చేసుకుని పార్టీ చేసుకొన్నారని తెలిపారు. అనంతరం సిగిరెట్ తాగి పక్కన ఉన్న 815 బోటుపై పడేసినట్టు సీపీ తెలిపారు. దీంతో వలకు ఉన్న నైలాన్ తాడుకు అంటుకొన్న మంటలు మిగిలిన అన్ని బోట్లకు వ్యాపించి కాలిపోయాయని వివరించారు. ఇది గమనించిన వీరు అక్కడి నుంచి జారుకున్నారని తెలిపారు. వీరిద్దరిపై ఐపీసీ సెక్షన్ 437,438,285 ప్రకారం కేసు నమోదు చేశామని సీపీ తెలిపారు.

# బిజెపి పార్టీని గెలిపించండి... అభివృద్ధిని అడగండి...

**బీసీ ఎమ్మెల్యేగా గెలవకుంటే అగ్రవర్ణాలు అవహేళన చేస్తాయి...**

**అమరవీరుల జిల్లా ప్రకటించే బాధ్యత మేం తీసుకుంటాం...**

**చల్లా చాలెన్ కట్టల్సివస్తుంది....**

**పరకాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్.**

**హనుమకొండ/ పరకాల /నవంబర్ 25, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గం పరకాల పట్టణంలో శనివారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మమతా నగర్, మాదారం దళిత కాలనీ, నటరాజ్ టాకీస్ ,జయ డీలక్స్, ఆకులవాడ, పిట్ట వాడ, కుమ్మరి వాడ ,కూరగాయల మార్కెట్ వరకు ప్రచారం చేశారు. ప్రచారంలో ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో బిజెపి వస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బహుజన బిడ్డగా మీ ముందుకు వచ్చాను ఆదరించండి గెలిపించండి అని కోరారు. పట్టణంలోని మహిళలు మంగళహారతులతో, బతుకమ్మలతో స్వాగతం పలికారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని అన్నారు. పరకాలను అమరవీరుల జిల్లా చేసేందుకు బిజెపి పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. పరకాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజి, విద్యాసంస్థలను కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. పరకాలలో ఒకవేళ చల్లా ధర్మరెడ్డి గెలిస్తే చల్ల చాలన్ వసూలు చేస్తారని హెచ్చరించారు. పరకాలలో వర్తక వ్యాపారులు స్వతంత్రంగా బిజినెస్ చేసుకోవచ్చని బిజెపి పార్టీ మీకు అండగా ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారని, నిరుద్యోగులను మోసం చేశారుని గుర్తు చేశారు. ప్రజలకు భద్రత లేకుండా ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాముల ప్రభుత్వమని అందులో ముఖ్యమంత్రి ఎవరో ప్రకటించుకునే సమయం సరిపోవట్లేదని అలాంటి పార్టీని మనం ఓడించాలని అన్నారు. పరకాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవకుంటే అగ్రవర్ణాలు బీసీలకు రాజ్యాధికారం ఇస్తే సాధించుకోలేదని అవహేళన చేస్తాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అందరం బహుజన బిడ్డకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బిజెపి పార్టీ రావడంతోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, పేదలకు ఎన్నో సబ్సిడీ తోపాటు సంక్షేమ పథకాలు





అందించేందుకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ ప్రచారంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.





**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 25/అక్షరం న్యూస్.**

కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో స్థానం లేకుండా చేయాలని పరకాల బి.ఆర్.ఎస్.అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.శనివారం నియోజకవర్గంలోని సంగెం మండలం రామచంద్రపురం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను అన్ని రంగాల్లో కేసీఆర్ అభివృద్ధి చేశారని,వారి పాలనలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉన్నారని అన్నారు.అలాంటి సమయంలో అరవై ఎండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఛాన్స్ అంటూ బోగస్ మాటలు చెప్పుకుంటూ ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు.అలాంటి పార్టీల నాయకులు గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని అన్నారు.ఒక్క రామచంద్రపురం గ్రామంలోనే దాదాపు 53 కోట్లతో అభివృద్ధి చేసామని అన్నారు.రాబోయే రోజుల్లో ఎన్నికల అనంతరం ఆసరా పెన్షన్ ద్వారా అత్తకు రూ.5000 , కోడలకి సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 ఇస్తామని మళ్ళీ ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఇంటి లో మొత్తం అత్త కోడలకు కలిపి రూ.8000 వస్తాయని అన్నారు.పట్టణాల కంటే పల్లెలు అభివృద్ధి చెందాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంలో పల్లెల్లో పల్లె ప్రగతి,హరిత హారం,వైకుంఠ ద్వార, క్రీడా ప్రాంగణం ఇలా ప్రతి ఒక్కటి చేసామనిఅన్నారు.నియోజకవర్గంలోని మన సంగెం మండలంకు టెక్స్ టైల్ పార్క్ తీసుకువచ్చామని దానిలో మన గ్రామ యువత అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు కన్వీనర్ కండగట్ల నరహరి, సర్పంచ్ జయశ్రీ -దిలీప్ రావు, మాజీ ఎంపీటీసీ కత్తి రమేష్ గౌడ్,దోపతి మనోజ్,మండల నాయకులు జక్క మల్లయ్య,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురం మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటి ఎన్నిక

**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ నవంబర్ 25 అక్షరం న్యూస్/**




ఖానాపురం మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ (సూర్య),అధ్యక్షుడు బి.మల్లేష్ (సీనియర్ జర్నలిస్ట్,పబ్లిక్ న్యూస్ ),ప్రధాన కార్యదర్శి మేర్గు గంగాధర్ (ప్రజాపక్షం ) ,సహాయకార్యదర్శి మల్యాల భరత్ (జనం న్యూస్ ), కోశాధికారి ఎస్ కె.యాకుబ్ పాష (తెలంగాణ వాణి ),కమిటి సభ్యులు జనగాం ప్రవీణ్ (నేటిధాత్రి ), బి.సురేష్ (మెట్రో) ,ఎస్ .కె .అహ్మద్ (సామాజిక తెలంగాణ) , జె.లింగయ్య (999టివి) ,కె.భరత్ (అక్షరం) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జర్నలిస్ట్ లంతా ఏకమై జర్నలిస్ట్ లు ఏదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని ప్రెస్ క్లబ్ కమిటి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

## ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

**కరీంనగర్/సైదాపూర్,నవంబర్25(అక్షరం న్యూస్):**

మండలంలోని జడ్పీహెచ్ఎస్ వెన్నంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థి బృందము గ్రామంలోని పౌరులందరికీ ఓటు హక్కు వినియోగించుకోవడం గురించి ర్యాలీ తీసి అంబేద్కర్ కూడలిలో గ్రామ పౌరులందరికీ డమ్మీ ఈవియం మిషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న పౌరులకు విద్యార్థులతో సహా వారి వద్దకే వెళ్లి నవంబర్ 30న ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఈవిఎం సూచిస్తూ వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ ...రాష్ట్ర భవిష్యత్తు కోసం రాష్ట్రంలో ఉన్నత విద్యావంతులు తప్పకుండా వారు ఏ ప్రాంతంలోనున్న ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కేతిరి శ్రీనివాస్ రెడ్డి,జై గోపాల్ సింగ్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్,శారదా దేవి రవీందర్,సిఆర్పి రమేష్,క్రాఫ్ట్ టీచర్ నళిని,తదితరులు పాల్గొన్నారు.



## కళాకారుల ప్రచార ర్యాలీ లో పాల్గొన్న సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్25(అక్షరం న్యూస్):**

మండలంలో కళాకారుల ప్రచార ర్యాలీ లో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్,బిఆర్ఎస్ నాయకుల తో కలిసి ప్రచారంలో ఆదివారం పాల్గొన్నారు.కళాకారులు బి ఆర్ ఎస్ అభివృద్ధి కార్యక్రమాలు,హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్ చేసిన అభివృద్ధి పై కళాకారులు పాటలు,నృత్యాలు చేశారు.అనంతరం బిఆర్ఎస్ నాయ కులు,కార్యకర్తలతో కారు గుర్తు కు ఓటు వేయాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 25(అక్షరం న్యూస్):**

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముల్కనూర్ ఎస్సై ఎన్. సాయిబాబు ప్రజలకు సూచించారు. శనివారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, కొప్పురు, భీమదేవరపల్లి, గట్లనర్సింగాపూర్, ముస్తఫాపూర్, మల్లారం గ్రామాల్లో బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో, పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోకి ఎవరైనా అజ్ఞాత శక్తులు వస్తే వారికి సహకరించకూడదన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, బిఎస్ఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఉద్యమకారుడు బొచ్చు వినయ్‌కి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు.



**హనుమకొండ/ పరకాల /నవంబర్ 25, అక్షరం న్యూస్.**

వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ స్వర్గీయ బొచ్చు వినయ్ కి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు. శనివారం పరకాల పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వరంగల్ గ్రంథ సంస్థ చైర్మన్ స్వర్గీయ బొచ్చు వినయ్ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి గత స్మృతులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ శనిగీరపు రజనీనవీన్, వార్డు అధ్యక్షుడు బొచ్చు సుమన్, సోషల్ మీడియా ఇన్చార్జ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## కటాక్షపూర్ లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం.



**హనుమకొండ/అత్మకూర్,నవంబర్ 25,అక్షరం న్యూస్.**

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటి అద్యక్షుడు కీర్తి లక్ష్మణ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎండి గఫూర్ అద్వర్యంలో శనివారం జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వివరిస్తూ.... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. భారాస,బిజెపి పార్టీ ల జుటా మాటలు నమ్మి మోసపోవద్దని, పరకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో ఉప సర్పంచ్ ఒన్నాల సాంబయ్య, వార్డు సభ్యులు భూక్యా అరుణ రమేష్, కాసు మల్లయ్య ,మాలగాని చిన్న రాజన్న, కాసు మల్లయ్య, బిక్షపతి, శీను, అజారుద్దీన్, సాదిక్, రవి, సతీష్, శ్రీధర్, ప్రశాంత్ ,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలవండి..

**పరకాలలో పలు వార్డులలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి..**





**హనుమకొండ/ పరకాల /నవంబర్ 25, అక్షరం న్యూస్.**

గడిచిన పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మంచి చేస్తున్న పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా నిలవాలని వారి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. శవివారం పరకాల పట్టణంలోని 21,9 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహిళలు జ్యోతికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల అభివృద్ధే మా అభిమతమని, పరకాల నియోజకవర్గం మరింత డెవలప్ చేసేందుకు శ్రయశక్తుల కృషి చేస్తామన్నారు. 2014కు ముందు, తర్వాత ఎలా ఉందో ప్రజలు ఒకసారి మనస్సుపెట్టి ఆలోచించి చూడాలని కోరారు.పరకాల పట్టణం దశదిశలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు.గతంలో పట్టణవాసులు ఎదుర్కుంటున్న ఎన్నో సమస్యలు పరిష్కరించమన్నారు.ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి చల్లా ధర్మారెడ్డికి అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ లో చేరిక.

**హనుమకొండ/ పరకాల /నవంబర్ 25, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పరకాల జడ్పిటిసి సిలువేరు మొగిలి ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి టిఆర్ఎస్ కండలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి బిడ్డను మా కుటుంబ సభ్యుని లాగా బావిస్తానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని అన్నారు.పార్టీ లో చేరిన వారు సిలువేరు శ్రీకాంత్ , కీర్తి దినాకర్ , మధుకర్ , వెంకటేష్ ,రవి వర్మ , సమర వర్ధన్ , సిద్దు , అరుణ్ , శివాజీ , శ్రీకాంత్ , ఆకాష్ , అరవింద్ , జోహార్ , రాకేష్ , చిరంజీవి , రమేష్ , నరేష్ , భాను , వేణు , పృధ్వి , చందు , ఆదర్శ్ , జీవన్ వర్మ , ప్రవీణ్ , రాంబాబు , నవీన్ , కర్ణాకర్ , భిక్షపతి మరియు తదితరులు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం ప్రచారం

కరీంనగర్/సైదాపూర్,నవంబర్25(అక్షరం న్యూస్):

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాశ్,అబెండ్కర్ సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హుస్నాబాద్నియోజకవర్గం లోని బహుజన ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేస్తూ,చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.మరొకసారి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే బిజెపితో కలిసి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కారు గుర్తుకు గాని,బిజెపి పార్టీ పువ్వు గుర్తుకు గాని ఓటు వేయకుండా చేతి గుర్తుపై ఓటెయ్యాలని కోరారు,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తూ వివిధ నియోజక వర్గాలలో పలు జిల్లా కార్యాలయాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు విస్తృత పర్యటన చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రచారాలు చేస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని, అంతేకాకుండా మరోసారి బిఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం కల్పిస్తే తెలంగాణలో ఉన్న నిరుద్యోగులకు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని, తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాల పేరిట ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కలిపించలేదని,నిరుద్యోగ భృతి లేదని,డబుల్ బెడ్రూం లేదని, మూడు ఎకరాల భూమి లేదని, బిసి బంధు లేదని,దళిత బంధు అందలేదని,మైనార్టీ బంధు లేదని,అనేక విధాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను కులాల పేరుతో విభజించి పాలించి మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందని, తెలంగాణ ప్రజలు వారి అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ అభ్యర్థులను 119 నియోజకవర్గాలలో భారీ



మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు సుంచు రమేష్,మండల నాయకులు పిడిశెట్టి రవి,బెజ్జంకి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం వెంకట్రాజన్,ప్రసాద్,పాషా, అక్కన్నపేట సర్పంచి ముత్యాల సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ కాశి వేణి ఎల్లయ్య,మాజీ సర్పంచ్ గంగార అనిల్,సందీప్,అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## కేసిఆర్ ఓడిపోవడం తథ్యం...
## కర్ణాటక సివిల్ సప్లై మంత్రి మునియప్పన్

**మంచిర్యాలబ్యూరో,నవంబరు25,(అక్షరం న్యూస్) :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపవనాలు మంచిగా వీస్తున్నాయని అధికారంలోకి కాంగ్రెస్ రావడం జరుగుతుందని కేసీఆర్ ఓడిపోవడం తథ్యమని కర్ణాటక సివిల్ సప్లయ్ శాఖ మంత్రి మునియప్పన్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం మంచిర్యాల వచ్చారు.ఆ సందర్భంగా మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఆరోజు ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆ నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజల నుంచి కాంగ్రెస్ కు అపూర్వమైన ఆదరణ లభిస్తోందన్నారు.అయితే కర్ణాటక తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు తప్పకుండా అమలు చేస్తారని తెలిపారు.ముఖ్యంగా మహిళలకు రిజర్వేన్లు అమలు చేయాలని దివంగత రాజీవ్ గాంధీ ఎంతో ఆశించారని తెలిపారు.ఆ రిజర్వేషన్లతో మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు సురేఖ,కాంగ్రెస్ మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు ఇద్దరు అసెంబ్లీలో అడుగుపెట్టాలని ఆకాంక్షించారు.కాగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కేసీఆర్ కాంగ్రెస్ కు ఇచ్చిన మాట తప్పారని ఆరోపించారు.ఆ సందర్భంగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ..తాను ఎమ్మెల్యేగా గెలిస్తే వాడ వాడల క్లబ్బులు పెడతారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన స్థాయి మరిచి తనపై విమర్శలు చేయడం తగదని ఆయన విమర్శించారు.హైదరాబాదులో కేసీఆర్ హయాంలో క్లబ్బులు ఎలా నడుస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.తాను టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్లబ్బు మూసివేసినట్లు తెలిపారు.రైతు బీమా ఓ చేత ఇస్తూనే మరో చేత ధాన్యం తరుగు పేరుతో రైతులను బిఆర్ఎస్



దోపిడీ చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు.ఆ రైతులు ప్రభుత్వ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.కౌలు రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్కు మంచి స్పందన ఉందని తెలిపారు. దాంతో కర్ణాటక తరహాలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఆమోదయోగ్యమైన పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు.ఆ సమావేశంలో కర్ణాటక ఎమ్మెల్యేలు దేవేందర్,శ్రీనివాస్ కాంగ్రెస్ నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు బిఆర్ఎస్

**ఓట్లు మాయే సీట్లు మావే...ప్రజల పక్షపతి మా ధర్మన్న..**
**ఆముదాలపల్లి అశోక్ గౌడ్..**



**హనుమకొండ/ పరకాల /నవంబర్ 25, అక్షరం న్యూస్.**

అభివృద్ధికి మారుపేరు బిఆర్ఎస్ పార్టీ అని పరకాల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు, లక్ష్మీపురం మాజీ గ్రామ సర్పంచ్ ఆముదాలపల్లి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మరెడ్డి గెలుపుకై ప్రచారం చేశారు. పరకాల అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డి రైతుల కోసం మన గ్రామ సమీపంలో చెక్ డ్యాం నిర్మించి మూడు పంటలు పండే విధంగా కృషి చేశాడని తెలిపారు. అదేవిధంగా ప్రజలు ఏ కష్టాల్లో ఉన్న ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే స్పందించే నాయకుడు ధర్మరెడ్డి అని అన్నారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటేనే రెండోసారి గెలిపించుకున్నామని, అలాంటి మన ఇంట్లో ఒక పెద్దన్న లాంటి వ్యక్తిని మూడోసారి గెలిపించుకుంటే మన నియోజకవర్గం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుక వచ్చే సత్తా ఉన్న ధర్మాన్నను మూడోసారి గెలిపించుకొని మంత్రిగా చూడాలని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని నిజానికి పరకాలలో ఎప్పుడో గెలిచిన వ్యక్తి మన ధర్మన్న లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని గ్రామ ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లెబోయిన రాజు, మంగళపల్లి రాజయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ దానం నిరంజన్ ,పల్లెబోయిన సురేష్, మాజీ సర్పంచ్ ఆలేటి రవీందర్, వడ్ల మహేందర్, యూత్ నాయకులు పల్లబోయిన రాజేష్ ,పుట్ట చంద్రమౌళి, శ్రీకాంత్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో పొన్నం గెలుపు పక్కా

**కాంగ్రెస్ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 25 (అక్షరం న్యూస్):

హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపు ఖాయమని, ఆయనకు ఓటువేసి గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70 నుంచి 88 అసెంబ్లీ స్థానాలు గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్లు తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో మగ్గిపోయిందని ఆరోపించారు. కెసిఆర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి వంటి హామీలు, దళిత బంధు, బీసీ బంధు దశలవారీగా ఇస్తానని రాజకీయ పబ్బం గడిపారని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు ఇప్పుడు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజలందరూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న, తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 25 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాడవాడలా హోరెత్తిస్తున్నారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊరడి జైపాల్ రెడ్డి, కదారి ఆదాం, మ్యాక స్వామి, రేణికుంట్ల యాకుబ్ ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దేవరాజు శంకర్, మ్యాక దేవయ్య, యెహోను కడారి వీరభద్రయ్య, తాడూరి నిరంజన్, దండెపల్లి కమలాకర్, మ్యాక విజేత, పోగుల ప్రసాద్, మ్యాక శ్రీను, ఇంగే తిరుపతి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# చట్టసభల్లోకి సిపిఎం పార్టీ అభ్యర్థులను పంపండి.

## కొలిశెట్టి యాదగిరిరావు



**సూర్యాపేట/నేరేడుచర్ల/ నవంబర్ 25 (అక్షరం న్యూస్):-**

చట్టసభల్లో కి ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులని పంపించండని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ఓటర్లను అభ్యర్థించారు.మండలంలోని పత్తేపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సిపిఎం పార్టీ అభ్యర్థి మల్లు లక్ష్మి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలైనా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళితులకు మూడు ఎకరాలు, దళిత బంధు, బీసీ బందు, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, గ్రూప్ వన్ పేపర్ లీకేజ్, డ్వాక్రా మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, ఏ ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు.గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న ఆరి బండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటికీ అభివృద్ధి సరిగా నోచుకోలేని గ్రామాలు ఉన్నాయన్నారు. అందుకే ప్రజాసమస్యల పై క్షేత్రస్థాయిలో పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మాజీ సర్పంచ్ మచ్చ సోమయ్య, మడుపు దేవయ్య, వెంకయ్య, ములకలపల్లి నాగేష్, వెంకటయ్య, సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేద్దాం

**మండల యువతి యువకులు కదలిరండి**
**మండల యూత్ ప్రెసిడెంట్ సామల్ల దేవరాజ్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 25 (అక్షరం న్యూస్):**

ఈ రోజు మన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్ నిర్వహించే రోడ్ షో ను విజయవంతం చేయడానికి మండల అన్ని గ్రామల నుండి భారీ ఎత్తున తరలిరావడానికి వీర్నపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సామల్ల దేవరాజ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా సమల్ల దేవరాజు మాట్లాడుతూ ఈ రోజు వీర్నపల్లి మండల కేంద్రంలో జరగబోయే కేటీఆర్ రోడ్డు షో ను విజయవంతం చేయాలని ,మండలంలోని యువతి యువకులు అందరు భారీ ఎత్తున తరలిరావాలని కోరడం జరిగింది,అదేవిధంగా అన్ని గ్రామాల రైతన్నలు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు, ప్రజలందరూ,తరలివచ్చి సిరిసిల్లను అభివృద్ధి చేసిన కేటీఆర్ ను మరోసారి దీవించి కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారం అజయ్, వైస్ ప్రెసిడెంట్ పొన్నం దేవరాజ్,వీర్నపల్లి పట్టణ యూత్ అధ్యక్షులు మద్దిలేని లక్ష్మీనారాయణ,పరిమళ రాజు,రాయిని శ్రీనివాస్,దర్శనాల కర్ణకర్ ,దేవేందర్,అరవింద్ ,నరేశ్ కుమార్ నాంపల్లి,అన్ని గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం

**గౌడలు మోసపోవడానికి సిద్ధంగా లేరు..!**
**బిఆర్ఎస్కు గౌడన్నల మద్దతు**
**సతీష్ బాబు హ్యాట్రిక్ విజయం తథ్యం**
**జడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్ గౌడ్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 25 (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మి గౌడలు మోసపోవడానికి సిద్ధంగా లేరని భీమదేవరపల్లి మండల జడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో గౌడ ప్రతినిధుల హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కుల రాజకీయాలతో పొన్నం నాటకమాడుతున్నాడని, కులాల మధ్య చిచ్చుపెట్టే పొన్నం ను ఓడించేందుకు గౌడన్నలు ఏకం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గౌడల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మే స్థితిలో గౌడలు లేరన్నారు. రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా గౌడల తాళ్ల పన్ను రద్దు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ గౌడల కోసం హైదరాబాదులో నీరా కేఫ్ ఏర్పాటు చేయడంతో పాటు వైన్స్ టెండర్లలో 15 శాతం రిజర్వేషన్ కల్పించారు. 50 సంవత్సరాలు దాటిన గౌడలకు పింఛన్ సౌకర్యం, ప్రమాద భీమా కల్పించారన్నారు. ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం, గౌడ భవనాల నిర్మాణం, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాల ఏర్పాటు కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కులం అని చెప్పుకు తిరిగే పొన్నం ప్రభాకర్ గతంలో ఎంపీగా ఉన్నప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గానికి, గౌడల సంక్షేమానికి ఏం చేశారో చెప్పాలన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కులమతాలు తేడా లేకుండా అందరికీ సాయం అందించారని, గౌడ సంక్షేమం కోసం కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ అభ్యర్థి సతీష్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. హుస్నాబాద్ లో సతీష్ కుమార్ హ్యాట్రిక్ విజయం తద్యమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ కు హుస్నాబాద్ నియోజవర్గ స్థాయి గౌడ సంఘం సంపూర్ణ మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు.కేడీసీసీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్, హుస్నాబాద్ నియోజవర్గ ఇన్చార్జి బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, పూదరి రాజేశ్వరి గౌడ్, బొమ్మగాని అనురాధ, పరశురామ్ గౌడ్, రాజేశం గౌడ్, అనగాని వీరన్న గౌడ్, పాకాల శ్యాంసుందర్ గౌడ్, జాగిరి కుమార్ స్వామి గౌడ్, భీమదేవరపల్లి గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి జయంత్ గౌడ్, వంగ కృష్ణమూర్తి గౌడ్, జనార్ధన్, బైరి రాజు గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, నల్లగోని రాజు గౌడ్, బుర్ర సమ్మన్న గౌడ్, హుస్నాబాద్ నియోజవర్గ స్థాయి గౌడ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బలవంతుల రాజ్యం బిజెపి తోనే సామాన్యుల రాజ్యం

## -గంట రవికుమార్.



**వరంగల్ జిల్లా/తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**
డివిజన్ 35 ఏసీ రెడ్డి నగర్, ఎస్సి కాలనీ, శివనగర్ ప్రాంతాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు గెలుపుకై గంట రవికుమార్ విస్తృతం ప్రచారం నిర్వహించాడు. ప్రచారంలో భాగంగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే తమ బతుకులు ఇలా తయారయ్యాయని, జీవనోపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక సామాన్యులు, చదువుకున్న యువత ఇబ్బందులు పడుతున్నారని డివిజన్ వాసులు తమ భాదను తెలియజేశాడు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. ఓట్ల కోసం సంక్షేమ పథకాలను చూపి అధికారంలోకి రావాలనుకోవడం సరైనది కాదన్నాడు. దేశభవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుచూపుతో ముందుకెల్తున్న బిజెపికి ఓటు వేయాలని కోరాడు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల మాటలకు మోసపోయిన నియోజకవర్గ ప్రజలు ఈ సారి ఎలాగైనా బిజెపి గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. ఆ రెండు పార్టీలను గెలిపిస్తే మళ్లీ పాత రోజులే పునావృతం అవుతాయని, బలవంతుడిదే రాజ్యం అవుతుందని పేర్కొన్నారు. సామాన్యులకు ఎటువంటి న్యాయం జరగదని.. కనీసం వారి కష్టాలు, సమస్యలను వారికి నేరుగా వెల్లి చెప్పుకునే వీలుండదని.. ప్రజలకు ఆ అవకాశం కూడా కల్పించారని ఎద్దేవా చేశాడు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు కేవలం స్థానిక ఎమ్మెల్యే అనుచరులకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దక్కుతున్నాయని, అర్హులైన పేదవారికి, బిజెపి కార్యకర్తలకు ఏ ఒక్కరికి కూడా ఈ పథకాలు దక్కడంలేదని విమర్శించాడు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దాదాపు అన్ని సంక్షేమ పథకాల్లో కేంద్ర ప్రభుత్వ వాటా వున్నదని ప్రజలు గమనించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పైరవీలకు తావులేదని, నిజమైన లబ్దిదారులకు మాత్రమే దక్కుతున్నాయని తెలిపాడు. పేదలకు అందే ఇండ్లలోనూ కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలకు పైగా వాటా కలిగి ఉందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేశాడు. అత్యధిక శాతం రహదారుల నిర్మాణం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయన్నాడు.ప్రజలతో రాజకీయాలు కాకుండా మంచి బంధాలు కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున అన్ని పథకాలు అందేలా చూస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలన పట్ల ప్రలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మరో మారు బిజెపి ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# సాధించుకున్న తెలంగాణ ను కాపాడుకోవాలంటే బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి





**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్**
:ప్రజాదీవన యాత్రలో భాగంగా ఈరోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ హన్మకొండ 10 వ డివిజన్ లో పోస్ట్ ఆఫీస్ (అమృత టాకీస్ పక్కన), నుండి ప్రారంభమై చమన్ మస్జిద్, నుమానియా హాస్పిటల్, యునికాన్ కూలర్స్ పక్క గల్లి, న్యూ రాయపూర, ఉజిలిబేస్, కాపువాడ జెండా, గుండం, మచిలీ బజార్ మీదుగా సాగి హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్ వద్ద ముగుస్తుంది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలు, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పతకాలు బేరీజు వేసుకోవాలని అన్నాడు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్ గ్యారంటీ స్కీమ్ లను అమలు చేస్తాం.ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కింది.ఏ ఆకాంక్షల కోసం అయితే మనం తెలంగాణా రాష్ట్రము కోసం కొట్లాడినమో తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక అవి నెరవేర లేదు తెలంగాణా దేనికి సాధించుకున్నాం ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వయం పాలన, కొరకు కాని సాధించున్న తెలంగాణాలో రాచరికం, నియంత పాలనా సాగుతుంది.తెలంగాణా రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఈ సారి అవకాశం ఇస్తే నెల రోజుల్లోపే ఆర్ గ్యారంటి స్కీమ్ లను ప్రజలకు అందచేస్తాం.తోమ్మిదేంట్ల పాలనలో ముఖ్యమంత్రి హెూదాలో కే.సి.ఆర్ వరంగల్ కు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదు వరంగల్ నగరాన్ని వాషింగ్టన్ చేస్తామంటూ కేసిఆర్ ఇచ్చిన హామీ ఏమయిది. నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ.ఎన్నికలు సమిపిస్తున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలి.తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని అన్నాడు.బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతూ ఉద్యమాలు చేస్తున్నట్టు నటిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు బెజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు మేము కొట్టినట్టు చేస్తాం నువ్వు ఏడ్చినట్టు చేయి అని బెజెపి బిఆర్ఎస్ కలిసి కట్టుగా ఈ దుర్మార్గానికి ఎండగట్టినాయి.మేధావులు విద్యార్థులు ప్రజలు ఆలోచించాలి రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆహికారంలో ఉండి ఏం సాధించిందో వరంగల్ నగరం ఏం అభివృద్ధి చెందిందో.మనం సాధించుకున్న తెలంగాణాలో మన అవసరాలు తీరాలంటే బిఆర్ఎస్ పార్టీని బొంద పట్టాలంటే కాంగ్రెస్ పార్టీ వెంట తెలంగాణా వాదులందరూ కలిసి పోరాడాలి.ఈ సారి జరిగే ఎన్నికలు ప్రజలకు కేసిఆర్ నియంత్రుత్వానికి మధ్య జర్గుతున్న ఎన్నికలు. కాబట్టి ప్రజలందరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావలి.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, గొట్టిముక్కుల రమణ రెడ్డి, మహమ్మద్ నసీర్, మంద రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు క్వింటలకు 3000 రూపాయలు మద్దతు ధర....

## భారీ ర్యాలీ రోడ్ షో...బిబిజెపి అభ్యర్థి రాణి రుద్రమ







**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/ నవంబర్ 25 (అక్షరం న్యూస్):**
కేంద్రంలో పాటు కంచర్ల రంగంపేట అడవిపదిర గ్రామాల్లో ఆయా బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి రాని రుద్రమ రెడ్డి మాట్లాడుతూ. గల్లీకో బెల్ట్ షాప్ ఏర్పాటుచేసి తాగుబోతులను చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాలో 114 గ్రామాలు ఉండగా మంత్రి కేటీఆర్ ఏ ఒక్క రోజు కూడా ఏ ఒకసారి కూడా గ్రామాల్లో పర్యటించలేదు కానీ ఇప్పుడు ఎలక్షన్ ఉందని ఊరు రా వస్తారు కానీ 10 సంవత్సరాల పదాలు చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదు బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు క్వింటలకు 3000 రూపాయలు మద్దతు ధర కలిగించే ఒక కిలో కూడా ఎక్కువ పోకుండా చూసుకుంటాం మాది జిమ్మ దారి అని అన్నారు. అలాగే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాబోయే ఎలక్షన్లో ఒక్కసారి నాకు ఓటు వేసి చూడండి నేను అభివృద్ధి చేసి చూపిస్తాను మీకు ఎలా అప్పుడు అందుబాటులో ఉంటాను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మాడుగుల లింబద్రి, బీజేపీ అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు బండారి మహేష్, మోహన్ ,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతి, నాయకులు ప్రకాష్ నాయక్, జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, శ్రీనివాస్, మహిళా నాయకులు పిట్ల పల్లవి, నాయకుడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానాయకుడు వొచ్చాడంటూ అడుగడుగునా అభిమానం..

## జూలూరుపాడులో కదిలిన కాంగ్రెస్ దళం..
## భారీ జన సమీకరణతో స్వాగతం పలికిన ప్రజలు..



**ఖమ్మం/ వైరా నవంబర్ 25 (అక్షరంన్యూస్)**
వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ గెలుపే లక్ష్యంగా చేపట్టిన ప్రచారంలో భాగంగా శనివారం కొమ్ముగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం పలుకుతున్నారు. మా నాయకుడు వొచ్చాడంటూ భారీ జన సమీకరణతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఈసందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ పదవితో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమను ఆదరిస్తే. గ్రామీణ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ మంచి పాలన అందిస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 20 మంది కార్యకర్తలు చేరిక

## కేకే మహేందర్ రెడ్డి అన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం
## బి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 25 (అక్షరం న్యూస్):**
బావు సింగ్ నాయక్ తండా కాంగ్రెస్ పార్టీలో 20 మంది కార్యకర్తలు చేరికయ్యారు వారికి కండువా కప్పి మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 400కే సిలిండర్ ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు 4000 పెన్షన్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న కేకే మహేందర్ అన్నకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశరాజు కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, లక్ష్మణ్, ప్రశాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

## ప్రచార బూత్ అధ్యక్షులు దుర్గేష్ యాదవ్,రాకేష్,

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్25(అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామం లో బిజెపి ప్రచార బూత్ అధ్యక్షుడు దుర్గేష్ యాదవ్, రాకేష్,ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.ముచ్చర్ల మరియు తండా లో గడప గడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రాణి రుద్రమ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిచారు.భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్య లక్ష్యంగా,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి రాణి రుద్రమరెడ్డి నీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సుద్దాల మహేష్,తిరుపతి,కావేటి మహేష్,వంశీ,ఉమేష్,అన్వేష్,రాజు,దినేష్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపుని ఎవరు ఆపలేరు. కోరం కనకయ్యని గెలిపించండి...

## పొంగులేటి ప్రధాన అనుచరుడు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్






ఖమ్మం/తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)
అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు. కాంగ్రెస్ గెలుపును కోరం కనకయ్య గెలుపును ఎవరు ఆపలేరని . కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ,, 108, విద్యార్థులకు ఫీజు రీయం బర్స్ మెంట్ లాంటి పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినవేనని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన,అవసరం ఉందని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కొరకు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇంటింటా ఓట్లు అడుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే, కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిదని, కొత్త వాళ్లు పాత వాళ్లు అనే ప్రమేయం లేకుండా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేయాలని, వారం కనకయ్య గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మేకల మల్లికార్జునరావు, వార్డ్ మెంబర్లు భానోత్ లక్ష్మ, తొండల ముత్తయ్య, మాజీ సర్పంచ్ బానోత్ నరసింహనాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు, చల్ల మల్లయ్య దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బత్తుల ఉపేందర్, చల్ల నాగేశ్వరరావు తురకబిక్షం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దొడ్డ వేణు గుండ్ల చిరంజీవి, చల్ల వీరన్న భానోత్ వీరనాగులు బానోత్ రాము, బండి ఉపేందర్ శీలపాక ఉపేందర్, చల్ల వీరన్న తిరుమల కొండ బాబు మంద రవి, బానోత్ కస్తూరి బాయి, మేకల సుకన్య, డ్వాక్రా మహిళా సంఘం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ “ప్రజలు మార్పు” కోరుకుంటున్నారు

**-బీఎస్పీ గెలుపు ప్రజల నిర్ణయం...**

**-బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్..**

**భద్రాది కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/నవంబర్ 25/ అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు ఉద్యమ పార్టీలపై ఉద్యమించనున్నారని అన్ని వర్గాలను అక్కున చేర్చుకునే బీఎస్పీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన పాల్వంచ పట్టణంలోని మంచికంటి నగర్,పాలకోయ తండా, శేఖరం బంజారా, పిచ్చయ్య బంజారా, రామస్వామి గుంపు ప్రాంతాల్లో విస్తృతంగా పాదయాత్రలు చేసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, పాత కాలం నాయకులతో నియోజకవర్గం అభివృద్ధి జరగదని ప్రజలు భావిస్తున్నారన్నారు. కొత్తతరం నాయకులతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, ఆ దిశగా బీఎస్పీ గెలుపును ప్రజలే అనివార్యంగా భావిస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను పర్యటించిన అన్నిచోట్ల వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులు, రైతులు, నవ, యువ ఓటర్లు విశేషంగా స్వాగతం పలుకుతూ తన గెలుపు కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్, కమ్యూనిస్టులపై ప్రజలే ఉద్యమించనున్నట్లు, ఆ ఉద్యమం పోలింగ్ రోజు ఓట్ల రూపంలో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అభివృద్ధి నినాదం అందుకోవడం ఆ తర్వాత అభివృద్ధిని, ప్రజలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం రివాజుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లలో ప్రజల్లో విస్తృతంగా చైతన్యం వెల్లివిరుస్తుందని అన్నారు. పార్టీని చూసి, పార్టీ అధినాయకుడిని చూసి ఓట్లు వేసే రోజులు పోయాయని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి గుణగణాలు తెలుసుకొని, ఇంటా బయట చర్చలు జరిపి ఆ తరువాతే పోలింగ్ బూతులకు వెళ్లి ఓట్లు వేస్తున్నారని అన్నారు. ఇది తెలియని కొందరు నాయకులు కోట్ల రూపాయలతో, డబ్బు మదంతో ఎన్నికల్లో గెలవచ్చని భ్రమలో ఉంటున్నారని భవిష్యత్తులో ఆ భ్రమలు తొలగిపోతాయని జోస్యం చెప్పారు. నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ



పేదలందరూ బీఎస్పీ వైపు ఉన్నారని తన గెలుపును ఆ వర్గాల వారే తమ భుస్కంధాలపై వేసుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారాల్లో స్థానిక సమస్యలను ప్రస్తావించడం చేతగాని నాయకులు బీఎస్పీ ముద్రించిన ఎన్నికల కరపత్రాన్ని కాపీ కొట్టి సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని, ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న కనీస సమస్యలు తెలుసుకోలేని నాయకులు ఏ ముఖం పెట్టుకొని వచ్చి ఓట్లు అడుగుతున్నారని విజ్ఞులైన గుర్తించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల కోసం ముందుకు సాగుతున్న తనను గెలిపిస్తే ప్రజా గొంతుకగా అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ నియోజకవర్గంగా నిలబెడతారని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి దీవించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాటబోయిన వసుంధర, కంపటి కిషోర్, కే.బాబు, ఏడెల్లి మార్తమ్మ,మంజు తదితరులు పాల్గొన్నారు.

## భ్రష్టు పట్టిన బీఆర్ఎస్ ను ఓడించండి.

**-కమలం పువ్వు కు ఓటు వేసి గెలిపించండి...!**
**-డబ్బులు ఇంజన్ సర్కార్ అంటే సురక్ష అభివృద్ధి..**
**-ప్రధానమంత్రి విదేశాలలో మన ప్రతిష్టను పెంచారు..**
**-టిఆర్ఎస్ అంటే భ్రష్టచార్ రాజ్య సమితి..**
**-వికాస్ కు అందరు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలి..**
**-ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానంద.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 25 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం సర్కస్ గ్రౌండ్ లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానంద మాట్లాడుతూరాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే సురక్ష,సంక్షేమం, అభివృద్ధి జరుగుతుంది.. భారత్ అంటే ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవిస్తున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాలలో మన ప్రతిష్టను పెంచారు.. బిఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రాజ్యసమితి అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానంద అన్నారు. యోగి ప్రసంగిస్తున్నంత సేపు కార్యకర్తలు బిజెపి అభిమానులు నినాదాలు చేశారు.భారత్ ఎవరిమీదికి దాడికి వెళ్లదు.. మన మీదికి దాడికి వస్తే ఎవరిని విడిచి పెట్టం..శనివారం తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీఎన్నికల ప్రచారంలో భాగంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ కు యోగి ఆదిత్యానంద సకల జనుల విజయసంకల్ప సభలో పాల్గొన్నారు. బి, కాంగ్రెస్ కలిసి ప్రజలను మోసం చేస్తూ మభ్యపెడుతున్నాయి. వికాస్ కు అందరు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. అధికారంలో ఉన్న బిఆర్ఎస్ వాళ్ల పరివారం తో కలిసి దోచుకుంటున్నారు, తెలంగాణలో ముస్లింలంతా కలిసి బలాన్ని పెంచుకోవడానికి భరాస ప్రయత్నం చేస్తుంది. ముస్లింలకు కల్పించిన రిజర్వేషన్ను దళితులకు బీసీలకు గిరిజనులకు భారతీయ జనతా పార్టీ ఇస్తుందని అన్నారు. 1969 నుంచి 2001, 2014,2023 వరకు ఉన్న ప్రభుత్వాలు నీళ్లు, నిధులు, నియమాకాలతో ప్రజల మభ్యపెడుతున్నాయి, భరోసా అంటే భ్రష్టాచార్ రాజ్య సమితి అని అన్నారు. కుటుంబ పాలన కొనసాగిస్తూ వారి కుటుంబాలు మృతి చెందుతున్నాయని అన్నారు.డబ్బులు ఇంజన్ సర్కార్ అంటే సురక్ష ,అభివృద్ధి అని అన్నారు. ప్రధానమంత్రి విదేశాలలో మన ప్రతిష్టను పెంచారు, మన ఎవరి మీద దాడికి వెళ్లాం మన భారత్ పైకి వస్తే విడిచిపెట్టమని తెలిపారు. భారతదేశంలో సమానత్వం తో పాటు మన రక్షణ చూసుకునే ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనని యోగి స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థులపై అక్రమంగా కేసులు పెట్టారని, బీజేపీ ప్రభుత్వం వచ్చాక అందరికీ జవాబు చెప్తామన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో అద్భుతమైనవని కొనియాడిన యోగి, బీఆర్ఎస్ పాలనలో అమరుల త్యాగాలను పక్కనపెట్టారని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేస్తోందని ఆరోపించిన యోగి, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతిపరులను జైలు పంపిస్తామన్నారు. భారత్ అంటే గరీబ్ కళ్యాణ్ అంటే రైతులు యువకులు సామాన్య ప్రజల కోసం పాటుపడేది భాజపా అని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండి ఉంటే వ్యాక్సినేషన్ రేషన్ ఇచ్చేవారు, అయోధ్యలో రామ మందిర్ నిర్మించేవారని ప్రశ్నించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు వికాస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డిసెంబర్ 22న అయోధ్య రామ మందిర్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ రాష్ట్ర నాయకులు ఏ రెడ్డి రాజిరెడ్డి. సంటి అంజిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ ,విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశం గుండం బాలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విజయంలో సానుభూతా...పార్టీ గర్వమా?

**-చెల్మెడకు చుక్కేదురవుతున్న వర్గాలు?**
**-అన్ని ప్రధాన సర్వేల్లోనూ కాంగ్రెస్‌దే విజయం.**
**-వేములవాడలో హస్తం, బీజేపీ మధ్యే పోటీ.**
**-మూడో స్థానంలో దూసుకెళ్తున్న బీఎస్పీ అభ్యర్థి.**
**-లోకల్’ దెబ్బతో నాలుగుకు పరిమితమైన బీఆర్ఎస్.**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ -25 (అక్షరం న్యూస్):**
వేములవాడ రాజకీయం రోజుకో క్రొత్త మలుపు తిరుగుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబుకు అధిష్టానం టికెట్ నిరాకరించడంతో నియోజకవర్గంలో పోటీ ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో టికెట్ సాధించడంలో చల్మెడ లక్ష్మీ నరసింహారావు సఫలమయ్యారు. గత కొద్దిరోజులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితంగా దగ్గర కావడం, డబ్బు బలం ఉండడంతో అధిష్టానం నుంచి టికెట్ కోసం పెద్ద ఇబ్బందులేమీ ఎదురుకాలేదు. అయితే ఎప్పుడైతే చెన్నమనేనికి టికెట్ నిరాకరించారో వేములవాడలో బీఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోయింది. పౌరసత్వం, జర్మనీలోనే ఉంటాడన్న అపవాదు ఉన్నా చెన్నమనేనికి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో తప్పనిసరిగా బీఆర్ఎస్ గెలుస్తుందని క్యాడర్‌తో పాటు అధిష్టానం బలంగా నమ్మేది. అయితే కేటీఆర్ ఒత్తిడితోనే టికెట్ చెన్నమనేని ఇవ్వలేదని ప్రచారం వినిపిస్తోంది.

ఆదికి కలిసొచ్చిన టికెట్ మార్పు..
బీఆర్ఎస్ టికెట్ మార్పు కాంగ్రెస్ అభ్యర్థి, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌కు కలిసొచ్చిందనే చెప్పాలి. పలుమార్లు చెన్నమనేని, ఆది శ్రీనివాస్ పోటాపోటీగా ఎన్నికల్లో తలపడ్డారు. ఆది శ్రీనివాస్ విజయం సాధించకపోయినా ప్రజల మనస్సును గెలుచుకున్నారు. ఓడినా నమ్ముకున్న పార్టీని మాత్రం వీడలేదు. దీంతో సానుభూతికి తోడు ఇప్పుడు స్థానికత తోడవ్వడంతో ఈసారి జరిగే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ విజయం బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకటనతోనే ఖాయమైందని ఇటు బీఆర్ఎస్ కేడర్‌తో పాటు స్థానిక ప్రజలంతా చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆది ప్రచారానికి ప్రజలు వేలల్లో తరలివస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ నరసింహారావు స్థానికుడు కాకపోవడం, రాజకీయాలపై పూర్తిగా పట్టులేకపోవడం కూడా గులాబీ పార్టీకి మైనస్‌గా మారింది. ఇటీవల ఓ చానెల్ నిర్వహించిన ఓపెన్ డిబేట్‌లో చల్మెడ తనకు నియోజకవర్గం గురించి ఏమీ తెలియదని.. ఇంకా ఇక్కడ పట్టుసాధించలేదని చెప్పడమే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. అయితే గెలిస్తే మాత్రం అభివృద్ధి చేస్తానంటూ చెబుతున్నా ఈ మాటలను ప్రజలెవరూ నమ్మడం లేదనే ప్రచారం జరుగుతోంది. తమ గురించి, నియోజకవర్గ సమస్యల గురించి పూర్తిగా తెలియని నాయకుడిని ఎలా ఎన్నుకోవాలి అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై యువత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. డబ్బులుంటే ఎమ్మెల్యే కావొచ్చనే వారికి ఈ ఎన్నికలు బుద్ధి చెప్పనున్నాయని పలువురు గుసగుసలాడుతున్నారు.

బీజేపీ, బీఎస్పీ ముందంజ
మరోవైపు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు అటుంచితే కనీసం మూడో స్థానాన్ని కూడా కాపాడుకునే పరిస్థితి కనిపించడం లేదు. గతంలో నాలుగు శాతమే ఓటు బ్యాంకు ఉన్న బీజేపీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో హెూరాహెూరీగా తలపడనుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థి మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు కూడా కొత్తవాడే కావడం గమనార్హం. వికాస్‌రావు ఎప్పటినుంచో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజలకు దగ్గరయ్యాడు. ఈక్రమంలోనే బీజేపీ అధిష్టానం ముందుగా తుల ఉమకు టికెట్ ప్రకటించి, ఆ వెంటనే నియోజకవర్గ సర్వేలను తెప్పించుకొని వికాస్‌రావుకు చివరి నిమిషంలో బీఫామ్‌ను అందజేసింది. దీంతో నిరాశ చెందిన తుల ఉమ పార్టీకి రాజీనామా చేసి తిరిగి సొంతగూటికి (బీఆర్ఎస్) వెళ్లినా బీజేపీకి ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అయితే తనతో కలిసి రావాల్సిందిగా క్యాడర్‌ను కోరినా వారు పూర్తిగా వ్యతిరేకించడంతో పాటు బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగానే పనిచేస్తామని స్పష్టం చేయడంతో తుల ఉమ అతికొద్ది మందితో కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. ఇదిలాఉంటే బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడి చివరి నిమిషంలో బీఎస్పీ టికెట్ దక్కించుకున్న డా.గోలి మోహన్ ప్రచారంలో దూసుకెళు న్నారు. ఎవరూ ఊహించని విధంగా మద్దతు కూడగడుతున్నారు. ఉన్నత విద్యావంతుడు కావడంతో తన ప్రసంగం, పార్టీ మేనిఫెస్టోతో యువతను ఆకట్టుకుంటున్నాడు. ఈ రెండు పార్టీల అభ్యర్థుల కంటే పూర్తిగా రాజకీయాన్నే నమ్ముకున్న అధికార పార్టీ అభ్యర్థి విపరీత ప్రచారం చేస్తున్నా ప్రజల నాడీని పట్టుకోలేకపోతున్నారు. దీంతో చల్మెడ లక్ష్మీ నరసింహారావు నాలుగో స్థానానికే పరిమితం కాకతప్పదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కొంపముంచుతున్న అతి విశ్వాసం..
ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెన్నమనేని ఓడితే అతివిశ్వాసమే దానికి ప్రధాన కారణం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పార్టీ అభ్యర్థి క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసులేకపోవడం, క్యాడర్ చెప్పిందే విని ముందుకుసాగడం, అంతకుమించి గత అభివృద్ధి, పార్టీనే నమ్ముకోవడంతో పాటు స్థానికత విషయంలో ఓటమి తప్పదని ఇప్పటికే స్పష్టం చేసినట్లు సమాచారం. వంటివి చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తన అభ్యర్థిత్వాన్ని ప్రజలు ఎలా రిసీవ్ చేసుకున్నారో ఇప్పటివరకు తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అభివృద్ధితో పాటు అభ్యర్థుల విషయం కచ్చితంగా ఉండేవారు. తను లోకల్‌గా లేనిరోజుల్లోనూ నియోజకవర్గంలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు తెలుసుకునే వారు. ఇది జీర్ణించుకోని కొందరు చోటామోటా నాయకులు ఈసారి చెన్నమనేనికి టికెట్ ఇవ్వొద్దంటూ కూడా కేటీఆర్‌తో పాటు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా గ్రహించిన చెన్నమనేని తనవెంట ఉండి వెన్నుపోటు పొడిచిన వారిని పూర్తిగా దూరం పెట్టేశారు. అంతేకాదు క్యాడర్ తిరుగుబాటుకు ఓ పత్రికా విలేఖరి నాయకత్వం వహించినట్లు గ్రహించి అందరినీ దూరం పెట్టేశారనే ఆరోపణలు కూడా వినిపించాయి. ఇక్కడే సదరు విలేఖరికి ఈసారి ఎన్నికల్లో చెన్నమనేనికి బదులు చల్మెడకు టికెట్ దక్కనుందనే సమాచారం తెలియడంతో వెంటనే చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. చెన్నమనేనికి వ్యతిరేకంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలందరికీ విషయం వివరించి వారంతా చల్మెడకు మద్దతు తెలిపేలా పక్కా ప్రణాళిక చేసినట్లు పలువురు బహిరంగంగానే ఆరోపణలు గుప్పించారు. వీరంతా ఓ ముఠాలా ఏర్పడి బయట జరిగేవేవీ దరిచేరనీయకుండా.. తాము చెప్పిందే వినేలా చల్మెడ చుట్టూ తన కొటారీని బలంగా నిర్మించారని సమాచారం. ఈ క్రమంలోనే చల్మెడను కలిసి శుభాకాంక్షలు చెప్పి మద్దతు పలుకుదామని వచ్చిన కొందరు పార్టీ నాయకులు, కార్యకర్తలను చల్మెడను కలవనీయకుండా, వారంతా తమ అనుకూల వర్గం కాదంటూ దూరం పెట్టేశారు. వీరి చేష్టలతో విసిగివేసారిన వారంతా కాంగ్రెస్, బీజేపీ కండువాలు కప్పుకున్నట్లు తెలిసింది. ఏదేమైనా ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడితే మాత్రం అదంతా స్వయంకృపరాదమే అవుతుందని పార్టీ సొంత నేతలే బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది.

## అవినీతి బీఆర్ఎస్ ను బొంద పెడదాం...

**- సామాన్యుడు స్వేచ్ఛగా బ్రతకాలంటే అధికారంలోకి కాంగ్రెస్ రావాలి...**
**- ఆరుగ్యారెంటీలను చూసి బిఆర్ఎస్ పార్టీ బెంబేలు..**
**- కబ్జాల పాలన కావాలా..? సబ్బండ వర్గాల అభివృద్ధి పాలన కావాలా..?**
**- ఇంటింటి ప్రచారంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి...**



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 25/అక్షరం న్యూస్:-**
గత పది సంవత్సరాలుగా అవినీతి అక్రమాలే ప్రధాన ఎజెండాగా,దొరికిన కాడికి దోచుకుని ప్రజలను పీల్చి పిప్పి చేసిన అవినీతి బీఆర్ఎస్ పార్టీని బొంద పెడదామని డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం నాడు అమీనాపురం గ్రామంలో మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీ నాయక్ ను గెలిపించాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొరల పాలనకు ప్రజల పాలనకు మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. ఎన్నో ఆశలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.నీళ్లు,నిధులు, నియామకాల పేరుతో గద్దనెక్కిన కేసీఆర్,అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేశాడని మండిపడ్డారు.నిరుద్యోగులకు,ఉద్యోగులకు, విద్యార్థులకు,ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే దొరల పాలనకు ఓటుతో బుద్ధి చెప్పి బిఆర్ఎస్ కు చరమగీతం పాడాలన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల ద్వారా న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అలా ఉంటే మానుకోటలో అవినీతి,అక్రమాలు,భూ కబ్జాలు విచ్చలవిడితనంగా పెరిగి సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.ప్రతి పనికి కమిషన్ల పేరుతో దండుకొని నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఇంటికి సాగనంపేందుకు మీరందరూ సిద్ధంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి అంబటి లక్ష్మీ,ఉప సర్పంచ్ అరిద్రపు శ్రీను, సిపిఐరాష్ట్ర సమితి సభ్యులు ఎన్ అశోక్ స్టాలిన్, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, దాసరి లింగస్వామి,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,లింగాల నేతాజీ,జన్ను కట్టయ్య,పోతుల రవి,యార సాగర్, కొనకటి మహేందర్ రెడ్డి,ఇనుముల కర్ణాకర్,చోప్పరి శరత్,మంద చిన్న,అనిల్,ఎర్రం శెట్టి అశోక్,శేకిడి సతీష్,యార.సాగర్,శేకిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపు

**-కారు జోరు సర్కారు కేసీఆర్**
**-ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడడ్డి,అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు భారీగా ఘన స్వాగతం పలికిన ఎస్సీ కాలనీ ప్రజలు.**
**-ఎన్నికల ప్రచారంలో పాల్గొని అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ని బారి మెజార్టీతో గెలిపించాలని**
**-ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్25/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపు. అయిజ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మరియు అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు నుభారీగా ఘన స్వాగతం పలికిన ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు.అలాగే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది.ఆయిజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న మరియు 4వ వార్డు కౌన్సిలర్ కలుకుంట్ల నాగమ్మ మరియు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సి కాలనీ లోని 16,4,15,3వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శనివారం అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సి కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మరియు మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. సారు కారు సర్కారు అనే నినాదంతో కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. అయిజ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మరియ అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మాట్లాడుతూ రైతు బంధు, బీమా, కరెంట్ ,కళ్యాణ లక్ష్మీ లతో పాటు చాలా సంక్షేమ పథకాలు అమలు చేసి సకలజనుల అభివృద్ధి కి బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు బాటలేసిందన్నారు. గురుకులాలు,దళిత బందు,బీసీ బంధు,చేప పిల్లల పంపిణీ, గొర్రెల యూనిట్ ల పంపిణీ, గీత కార్మికులు,బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లు లాంటి ఎన్నో పథకాలు బీసీ, దళిత,మైనారిటీ వర్గాలకు భద్రతా,భవిష్యత్ ను కల్పించాయన్నారు. మన ప్రాంతం బాగుండాలి బాగుపడాలంటే కెసిఆర్ నాయకత్వాన్ని మరియు అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ని బారి మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు,కౌన్సిలర్స్ నాగమ్మ,సీఎం సురేష్, శ్రీరాములు,చాకలి నరసింహులు,ఎరుకల వెంకటేష్,పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ నాగన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ దేవర జయన్న మాజీ చైర్మన్ రాజేశ్వరి,గజ్జి దేవరాజు, భద్రయ్య,ఎన్ఐ మేరమ్మ , మేకల నాగిరెడ్డి,ఉప్పరి చందు,తెలుగు ఆంజనేయులు,రంగు శ్రీధర్,షెడ్రెక్,చిన్నన్న,యోబు,గజ్జి ఆనంద్ గుపతి యుగంధర్,యేసు రత్నం, పులన్ రాజు,ఎలియాజర్,నక్క నరేష్,డబ్బ సైమన్,అంజీ,రాజు,పులన్ రాజు,వాక్స్ బోర్డు మెంబర్ జమాలుద్దీన్,ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,అభిమానులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొని ఇట్టి ప్రచారని విజయవంతం చేశారు.



## వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ఫ్రూట్స్ వెజిటేబుల్స్ ఫెస్టివల్

**రాజన్న సిరిసిల్ల/ నవంబర్ -25( అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పండ్లు కూరగాయలతో తయారుచేసిన ఆకృతులు ఆకట్టుకున్నాయి. ఈ ఫెస్టివల్ కార్యక్రమంలో పండ్లు కూరగాయలతో తయారుచేసిన ఫ్లవర్ వెజ్, తాబేలు, వినాయకుడు, టామ్ అండ్ జెర్రీ లాంటి ఆకృతులు, పండ్లు కూరగాయల ప్రాముఖ్యతను తెలిపే చార్ట్స్, ఆర్ట్స్, చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీ గడప గడపకు గ్యారంటీ కార్డులు

### రేకుర్తి 18 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ బాలబద్రి శంకర్



కరీంనగర్ జిల్లా బ్యూరో,25 నవంబర్ (అక్షరం న్యూస్):

నగర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి రేకుర్తి 18 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలబద్రి శంకర్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురమళ్ళ శీనివాస్ గెలుపు కోసం ప్రతి బూతులో బూత్ ఇన్చార్జులు మరియు స్థానిక మహిళలతో ప్రతి బూతులు గడపగడపకు గ్యారంటీ కార్డులు పంచుతూ చేతి గుర్తుకు ఓటేయాలని ఓటరు మహాశయులను స్థానిక రేకుర్తి మహిళలను యూత్ సభ్యులను ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని చెప్పడం జరిగింది, స్థానిక ప్రజలు గానీ యూత్ సభ్యులు గానీ సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ వైపే మేమున్నామని తెలియజేస్తూ, ఈసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే పేదలకు బడుగు బలహీన వర్గాల కు యువతకు ఉపాధి జరుగుతున్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి పార్టీని గెలిపించు కుంటాం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో ప్రజలు తమ విశ్వాసాన్ని చెప్పడం చాలా సంతోషంగా ఉంది, బి ఆర్ ఎస్ పార్టీ రాచరిక పాలన స్థానిక నాయకుల దౌర్జన్యాలను భూ కబ్జాదారులకు తగిన గుణపాఠం చెప్పాలంటే వారి అరాచకాలను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలి అని స్థానికం గా ప్రజలు కోరుకుంటున్నారు అని డివిజన్ ఇంచార్జ్ బలబద్రి శంకర్ అన్నారు.

## పొదెం గెలుపు కోసం తెలుగుతమ్ముళ్ల విస్తృత ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్: కాంగ్రెస్ తెలుగుదేశం సిపిఐ మిత్రపక్షాల కూటమి అభ్యర్థి పోదెం వీరయ్య గెలుపు కోసం భద్రాచలం పట్టణంలో తెలుగుదేశం కార్యకర్తలు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 20 వార్డుల పరిధిలో ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మూడు పార్టీల ఉమ్మడి ప్రచారంతోపాటు తెలుగుదేశం ప్రత్యేక క్యాంపెయిన్ని కూడా నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ అభిమానులు ఓటర్లను కలుసుకుంటూ కచ్చితంగా తెలుగుదేశం పార్టీ ఓటర్లు కాంగ్రెస్కి బదిలీ అయ్యేలాగా కృషి చేస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్.కె అజీమ్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలు తెగించి సాధించుకున్న తెలంగాణ దొరల పాలన చేతులకు వెళ్లిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడైనా మిత్ర ధర్మాన్ని కచ్చితంగా పాటిస్తుందని అందులో భాగంగా ఎన్నికల్లో పొదెం వీరయ్యను గెలిపించే బాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భుజం పై వేసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. నాయకులు కోడాల శ్రీనివాసన్ అభినేని శ్రీనివాస్ ఖమ్మం పాటి సురేష్ కుమార్ చిట్టిబాబు కుంచాల రాజారావు అనసూయ భవాని తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదేం వీరయ్య గెలుపుకై మాలమహనాడు నాయకుల ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్: మాలమహనాడు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదేం వీరయ్య గెలుపు కోరుతూ శనివారం మాలమహనాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ మాలమహనాడు మహిళ కార్యకర్తలతో కలిసి ఏఎంసి కాలనీ, కొర్రాజుల గుట్ట, భగవాన్ దాస్ కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిస్వార్థ పరుడు, నిజాయితీగల వ్యక్తి పేద ప్రజలకు అండగా ఉండే నాయకుడు పొదెం వీరయ్యకే మాలమహనాడు మద్దతు ఉంటుందని అందుకే ఆయన గెలుపు కోసం ప్రచారం చేస్తున్నామని. పొదేం వీరయ్యను గెలిపిస్తేనే భద్రాచలం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని. దళిత బహుజన యువత పెద్ద పెద్ద చదువులు చదువుకొనికూలి పనులు చేస్తున్నారని తెలంగాణ యువతరానికి భవిష్యత్తు బాటలు వేసేందుకు ఆనాటి యువత తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించారని. ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్నతెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా న్యాయం జరగలేదని, గ్రూప్ వన్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఇలాంటి అసమర్థ పాలనకు చరమగీతం పడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని. ఈ ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతున్నారని. రామయ్యను విస్మరించిన ఈ బిఆర్ఎస్ప్రభుత్వంకు ఓటమి తప్పదని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ ఆశ చూపిన పదవులకు డబ్బుకు ఆశపడకుండా నిబద్ధతగా ఉన్న పొదెం వీరయ్యని గెలిపిస్తేనే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పుణ్యక్షేత్రమైన భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని భద్రాచలం ప్రజలు పొదెం వీరయ్యను గెలిపించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరయ్య తప్పనిసరిగా మంత్రి అవుతారని, ఈ నియోజకవర్గ నుంచి ఆయన మంత్రిగా ఉంటే మన నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రజలకు వివరిస్తూ పొదేం వీరయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మాలమహనాడు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోరాడే వారికే పట్టం కట్టండి

- భద్రాద్రి గొంతుక కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించండి
- త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్
- భద్రాచలంలో మాణిక్ సర్కార్ రోడ్డు షో కి అపూర్వ స్పందన




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 25/ అక్షరం న్యూస్ :ప్రజా సమస్యలపై పోరాడే వారికే పట్టం కట్టి భద్రాచలం గొంతుక కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి సిపిఐఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ భద్రాచలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 30 తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచలం సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నాడు భద్రాచలం పట్టణంలో మాణిక్ సర్కార్ రోడ్ షో నిర్వహించారు. బ్రిడ్జి సెంటర్ చెక్పోస్ట్ పాయింట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి ప్రజలను ఉద్దేశించి మాణిక్ సర్కార్ మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు ప్రజల్ని విభజించి పాలించాలని చూస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బిజెపికి బీఆర్ఎస్ సర్కార్ బీ టీం గా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి అధికారంలోకి వచ్చాక ఆదివాసీలపై అనేక రకాల దాడులను ఎక్కువైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాస ఏజెన్సీ గడ్డపై మతోన్మాద విషం జిమ్మకుండా ఉండాలంటే ఎర్రజెండా పార్టీలను ప్రజలు గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అక్రమంగా సంపాదించిన సంపాదనతో ఎన్నికలలో గెలవాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యవంతులు కాబట్టే 30 సంవత్సరాల పాటు భద్రాచలంలో ఎర్రజెండా రెపరెపలాడిందని గుర్తు చేశారు. మరోసారి భద్రాచలం ప్రజల చైతన్యాన్ని చూపించే సమయం వచ్చిందని ఈ అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐఎం పార్టీని గెలిపించి ఈ ప్రాంత సమస్యలపై పోరాడే యువకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత సమస్యలపై మీడియా బాబురావు ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంటులో చర్చించి ఆదివాసీలకి అటవీ హక్కుల చట్టాన్ని సాధించారని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన సున్నం రాజయ్య కుంజ బుజ్జి తమ పదవీకాలం మొత్తం మచ్చలేని పరిపాలన అందించారని ఈ ప్రాంత అభివృద్ధిలో వారిది చెరగని ముద్ర అని మాణిక్ సర్కార్ స్పష్టం చేశారు. కరోనా కష్టకాలంలో సిపిఐఎం కార్యకర్తలు తమ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించారని అటువంటి సిపిఎం పార్టీకి ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే భద్రాచలం నియోజకవర్గం సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### సంక్షేమం సమగ్ర అభివృద్ధి సిపిఎం తోనే సాధ్యం.. ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య

గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధిని పున ప్రారంభించాలంటే ఎన్నికల్లో సిపిఐ ఎం పార్టీ గెలిచి తీరాలని సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. ప్రస్తుత భద్రాచల అభివృద్ధి మొత్తం కూడా సిపిఐ ఎం ప్రజా ప్రతినిధులు రాజయ్య బుజ్జి హయంలో జరిగిందని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న భద్రాచలంలో కొంతమంది అరాచక శక్తులు అలజడి సృష్టించాలని చూస్తున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఐ ఎం పార్టీకి అపూర్వ ఆదరణ కలుగుతుందని ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచి భద్రాద్రి గడ్డపై ఎర్రజెండా ఎగరేటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల తో పాటు మధ్యతరగతి వ్యాపార వర్గాల సమస్యపై పూర్తి అవగాహన ఒక సిపిఎం పార్టీకే ఉందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించినందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ రోడ్డు షో కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ సీనియర్ నాయకులు ఎల్లమంచిలి రవికుమార్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక సున్నం గంగా బి రమేష్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రశెట్టి వెంకట రామారావు లీలావతి తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొనగామాణిక్ సర్కార్ రోడ్ షో కి పట్టణం నుండి ప్రజలు తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు. బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభమైన రోడ్డు షో కార్యక్రమంలో అడుగడుగున పూల వర్షం కురిపిస్తూ డోలు కోయలు తీన్మార్ డాన్స్ లతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఇది గుర్తు పెట్టుకో బిడ్డ కెసిఆర్, 80 కీ పైగా సీట్లు సాధిస్తాం

- డ్యాములు, ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం, ఇందిరమ్మ పాలన తీసుకువస్తాం
- కరీంనగర్ లో టవర్ సర్కిల్ లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో వి.హన్మంతరావు ప్రచారం



కరీంనగర్ జిల్లా బ్యూరో,25 నవంబర్ (అక్షరం న్యూస్):

తెలంగాణ లో కాంగ్రెస్ 80 సీట్లు సాధించుకుని అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు అన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు గంజ్ సర్కిల్, అన్న పూర్ణ కాంప్లెక్స్, జఫ్రిరోడ్, టవర్ సర్కిల్ లో ప్రచారం లో పాల్గొన్నారు కేసీఆర్కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు ఈ ప్రాంతంలోని రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయలేదని, రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు ఎన్నికలు రాగానే కేసీఆర్ బక్క పలుచని వ్యక్తి అంటూ ప్రచారం చేస్తున్నాడని వందల కోట్లు, వేల ఎకరాలు దోచుకునే టప్పుడు కేసీఆర్, కేటీఆర్లు పోటీ పడతారని అన్నారు కరీంనగర్ గడ్డ మీది ఉండి సూటిగా సవాల్ చేస్తున్నా గుర్తుపెట్టుకో బిడ్డా కాంగ్రెస్కు 80 సీట్ల కంటే ఎక్కువే రాబోతున్నాయి డిసెంబర్ 3వ తేదీన లెక్కపెట్టు కోవాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ ఇందిరమ్మ రాజ్యంపై మాట్లాడుతున్నాడని బరాబర్ ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామన్నారు మేము కట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చూపించి కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు అడుగుతున్నాం కేసీఆర్ మేడిగడ్డను చూపించి ఓట్లు అడగాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ మూతి మీదున్న మీసాలున్న మొనగాడివే అయితే ఈ ఛాలెంజ్కు అంగీకరించాలన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసు కుంటారన్నారు ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్లను బాగుచేసే రాజ్యం అని, బీఆర్ఎస్ పాలన అంటే దొరలు, దోపీడి, కమీషన్లు, ఇసుక దొంగల రాజ్యం అని అన్నారు చివరకు ఆడబిడ్డల మెడల్లో ఉన్న తాళిబొట్లను లాక్కుంటున్న దోపిడిదొంగల రాజ్యం అన్నారు కాంగ్రెస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టులు కట్ట మన్నారు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టు, నాగార్జున సాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టు కట్టి ఏళ్లు గడుస్తున్న చెక్కు చెదరలేదన్నారు ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కడితే అది కుంగి పోయి పనికి రాకుండా పోయింది అన్నారు వేల కోట్లు నీళ్ల పాలైనాయని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు గ్యారెంటీలతో పాటు పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తామన్నారు బీఆర్ఎస్ ఉంటే 2 వేలే పింఛన్ ఇస్తారని అదే కేసీఆర్ను బొంద పెడితే ఇందిరమ్మ రాజ్యంలో 4 వేల పింఛన్ ఇస్తామన్నారు. బిజెపి, బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు మహిళలు 33శాతం రిజర్వేషన్ తెచ్చింది కాంగ్రెస్ అన్నారు దేశంలో మోదీ 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి కనీసం 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు 2000,1000, నోట్లు తెచ్చి కార్పొరేటర్ సంస్థలకు కొమ్ము కాసిన మోడీ సర్కార్ పై ప్రజలు వ్యతిరేకత తో ఉన్నారని అన్నారు రాష్ట్రంలో సీఎం కెసిఆర్ గల్లీ గల్లీ కి బ్రాందీ షాప్ల లు పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ గా తయారు చేశారని అన్నారు. అనంతరం టవర్ సర్కిల్ ప్రాంతంలో ఇంటి ఇంటా తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచారం కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, అంజన్ కుమార్, రేగులపాటి రమ్యారావులతో పాటు, నాయకులు కార్యకర్తలు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అందని పోస్టల్ బ్యాలెట్లు..

- ఆందోళనలో పోలింగ్ సిబ్బంది
- ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని భయమా
- భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పర్వం సమీపిస్తున్న నేపథ్యంలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయిఅసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే సిబ్బంది, అధికారులకు రెండో లెవెల్ శిక్షణ కార్యక్రమం ముగిసినా, వారికి ఇంకా పోస్టల్ బ్యాలెట్లు అందించకపోవడంపై భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "సరెళ్ళ నరేష్" ఈ విధంగా స్పందించారు

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునే హక్కును కేంద్ర ఎన్నికల కమిషన్ పోలింగ్ సిబ్బందికి కల్పించింది. పోలింగ్ శిక్షణ కేంద్రానికి పోస్టల్ బ్యాలెట్లను పంపిస్తామని అక్కడే ఓట్లు వేయాలని చెప్పిన ఎన్నికల కమిషన్ తర్వాత తాత్సారం చేస్తోంది పోలింగ్ సిబ్బందిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు. ఫాం 12 ద్వారా పోలింగ్ సిబ్బంది ఓటు కోసం దరఖాస్తున్నా, తమకు పోస్టల్ బ్యాలెట్ అందలేదని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారని.



గతంలో ఉద్యోగులకు నేరుగా ఇంటికి పోస్టులో పోస్టల్ బ్యాలెట్ వచ్చేది. ఈ సారి పోలింగ్ శిక్షణ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఇస్తామని చెప్పి అక్కడ ఇవ్వలేదని ప్రభుత్వ ఉద్యోగులు చెప్పారని. పోస్టల్ బ్యాలెట్ల జాప్యంపై రిటర్నింగ్ అధికారులకు,జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని ఉద్యోగులు వాపోతున్నారని తెలంగాణ రాష్ట్రంలో 4 లక్షల పోస్టల్ బ్యాలెట్లు ఉండగా అధికారులు కావాలని సమన్వయ లోపంతో ఇంకా పంపించకుండా జాప్యం చేస్తున్నారని పోలింగ్ సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఈ నెల 25వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్లు పంపించాల్సి ఉన్నా ఇంకా అందలేదు ప్రభుత్వ ఉద్యోగుల ందరూ ఈసారి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన రైతుల ఓటు ద్వారా బుద్ధి చెబుతారని భయంతోనే ఈ రకంగా కొత్త నాటకాలకు తేరాలెపారని..ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వాలు కూడా నిలబడలేదని. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు కూడా నూకల చెల్లాయని ఆయన మాట్లాడారు...

## పీఎం మోడీ సభలో ప్లేకార్డులతో నిరసన



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 25/అక్షరం న్యూస్: బిజెపి అభ్యర్థులకు మద్ద తుగా ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కా మారెడ్డి జిల్లా శాఖకు చెందిన చింతల శంక ర్ ఆధ్వర్యంలో జిల్లా బిసి సంఘ సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలిపారు అనంతం విలేకరులతో మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం వెంటనే జనగణన కులగనన చేపట్టిమహి ళా రిజర్వేషన్ బిల్లులో బీసీ లకు సబ్కోటా పెట్టాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్రం లో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చే యాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా బిసి మహిళా ప్రధాన కార్యదర్శి మంజుల మీడియా ప్రధాన కార్యదర్శి శ్రీగాద రాజేం దర్ ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుపలికిన ఆర్ఎంపీ పిఎంపి వైద్యులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 25/ అక్షరం న్యూస్ : ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థి మదన్మోహన్ రావుకు ఎల్లారెడ్డినియో జకవర్గ ఆర్ఎంపీ, పిఎంపి వైద్యులు తమ పూర్తిమద్దతును తెలిపారు. ఈ మేరకు ని యోజకవర్గంలోని లింగంపేట మండల కేం ద్రంలో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.కరోనాసమయంలో పెద్ద మనసుతో నియోజకవర్గంలోని పేదలకు అండగా నిలిచి అనేక రకాల వైద్య సేవల ను అందించారని అన్నారు.ఈ సమావేశా నికి హాజరైన మదన్మోహన్ మాట్లాడుతూ తనకు మద్దతు పలికిన ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నిరుపేదలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి పిఎంపీలే ని జమైన దేవుళ్లనీ అభివర్ణించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆర్ఎంపీ యాక్ట్ 2009ను సంస్కరించి అమలు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు.ఈ కార్యక్ర మంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన సుమారు 300 మం ది ఆర్ఎంపి,పిఎంపి వైద్యులు అసోసియే షన్ నాయకులు పాల్గొన్నారు.

## జై.. కాంగ్రెస్.. జై కవ్వంపల్లి

- మా పూర్తిస్థాయి మద్దతు కవ్వంపల్లి సత్యనారాయణ కే
- ముక్త కంఠంతో నినాదించిన తిమ్మాపూర్, మన్నెంపల్లి వాసులు
- హస్తానికే మొగ్గు చూపుతున్న యువకులు
- మానకొండూరులో హస్తం హిట్
- రోజురోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ అభిమానులు



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 25 (అక్షరం న్యూస్)

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం తిమ్మాపూర్, మన్నెంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది.ఏది ఏమైనా జై కాంగ్రెస్ జై కవ్వంపల్లి అనే నినాదాన్ని ప్రజలు వీడడం లేదు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తిస్థాయి మద్దతు కవ్వంపల్లి సత్యనారాయణకే ఉంటుందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో నినాదించారు. మంచి మనసున్న వ్యక్తి కవ్వంపల్లి సత్యనారాయణ అని గ్రామస్తులు మద్దతు పలికారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరపల్లి రమణా రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రమేష్, పోలు రాము, గోగూరి నరసింహారెడ్డి, శ్రీగిరి రంగారావు, గవ్వ రాజేందర్ రెడ్డి, ఎస్.ఎల్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం సుగుణ, తూముల శ్రీనివాస్,రావుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర కనకయ్య, జేజేల సంప త్, గుంటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కిరణ్, మహిళలు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్వచ్ఛందంగా అభిమానుల ప్రచారం

కవ్వంపల్లి అభిమానులు స్వచ్ఛందంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొంటూ అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఓటర్ నోట జై కాంగ్రెస్ నినాదం వినిపిస్తోంది.



## విజ్జన్న గెలుపు కోసం సమ్మక్క సారక్క ప్రత్యేక పూజలు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 25.. (అక్షరం న్యూస్ )ఓదెల మండలంలోని కొలానూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించాలని సమ్మక్కబి సారలమ్మ గద్దెల వద్ద అమ్మవారికి 51 కొబ్బరికాయలు. బంగారము. పసుపు. కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పీ రాజయ్య గౌడ్ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ప్రతి మనిషికి ఆపదలో అండగా ఉండే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు అత్యధిక మెజార్టీతో గెలవాలని వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు

ఇట్టి కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి %ూ ్ా% రాజయ్య గౌడ్. గాజుల శివశంకర్. మాటూరి నర్సయ్య. గాజుల గోపాల కృష్ణ. కంది కుమారస్వామి. కొవ్వంపల్లి భూమేష్. వెంకన్న. మహిళ సోదరులు తదితరులు పాల్గొనడం జరిగినది



## బీఆర్ఎస్,బిజెపిలు రైతులకు చేసింది ఏమీ లేదు

- దుబ్బాకలో రైతు పక్షపాతి ముత్యం రెడ్డి కుమారుడిని గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ కిసాల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి రావు, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి

దుబ్బాక /సిద్దిపేట్, నవంబర్ 25, (అక్షరం న్యూస్ )

టిఆర్ఎస్ బిజెపిలు రైతులకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి రావు, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి అన్నారు..శనివారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ... దివంగత నేత మాజీ మంత్రి ముత్యంరెడ్డి దుబ్బాకలోని రైతుల కోసం అహర్నిశలు కిసాన్ సేల్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేసారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని పేర్కొన్నారు.. కెసిఆర్ రైతు రుణమాఫీ చేయక ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతు సంక్షేమం జరిగిందన్నారు. దుబ్బాకలో వడగళ్ల వానతో దెబ్బతిన పంటలకు నష్టపరిహారం ఇస్తానని చెప్పి ఇప్పడికి రూపాయి సాయం చేయలేదన్నారు.. 2014 రుణమాఫీ కి సంబంధించి రీ షెడ్యూల్ చేయక స్థానిక ఓ బ్యాంకులో ఇప్పడికి మిత్తితో తీసుకున్న అప్పును చెల్లించాలని రైతుల మీద ఒత్తిడి చేస్తున్న ఇక్కడ గెలిచిన నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దివంగత నేత, మంత్రిగా పనిచేసిన ముత్యం రెడ్డి అప్పడి ముఖ్యమంత్రితో కొట్లాడి దుబ్బాక ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసారని తెలిపారు.. నియోజకవర్గంలో ప్రతి మండలం ఒక్క మార్కెట్ కమిటీ, టీటీడి కల్యాణ మండపలు, రైతుల కోసం చెక్ డ్యామ్ లు నిర్మాణం చేసింది కేవలం ముత్యం రెడ్డి అని కొనియాడారు..దుబ్బాక అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.. రైతు పక్షపాతి ముత్యం రెడ్డి ఆశయాలు కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఇక్కడి ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గడీల గోపాల్ రెడ్డి, డి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సముద్రాల గ్రామం లో పొన్నం ప్రభాకర్ సతీమణి ప్రచారం



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 25(అక్షరం న్యూస్) హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ హస్తం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వారి సతీమణి పొన్నం మంజుల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందనీ తెలంగాణ కోసం పోరాడిన పొన్నం ప్రభాకర్ వెనుకబడిన ప్రాంత%శీ% హుస్నాబాద్ ను అభివృద్ధి కోసం అసెంబ్లీ లో కొట్లడే వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్,మాజీ సర్పంచ్ దొమ్మాట జగన్ రెడ్డి, తంగళ్ళపల్లి గ్రామ ఉప సర్ప%శీ%చ్ తడిసిన నారాయణ రెడ్డి,%ాజ% సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్ పార్టీ అధ్యక్షుడు పున్నం సత్తయ్య, ఉప్పుల వెంకన్న, ఉప్పరపెల్లి రాజు, పంతంగి కనుకయ్య, అట్ల ప్రభాకర్, పంతంగి యాదయ్య,గట్టు శ్రీనివాస్, పరకాల శ్రీనివాస్, తడిచెట్టి హరికృష్ణ,నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నంగునురి శ్రీనివాస్,కార్యకర్తలు,అభిమానులు, మహిళలు గడ్డం సుశీల,పిల్లి రాజయ్య, గట్టు శ్రీనివాస్, యాదయ్య, జంగం రాజు, మెతుకు ఉప్పుల వెంకట్, చేర్యాల లావణ్య, కొండని వనిత ,సుజాత,అట్ల ప్రభాకర్,గడ్డం రాజు, మెతుకు రాజినికర్ రెడ్డి, ఈసంపెల్లి తిరుపతి, తడిశెట్టి శ్రీకృష్ణ, హరి, ఉప్పారం రాజు, గడ్డం లక్మరెడ్డి,పిల్లి సమ్మయ్య,పద్మ, తదితరులు 60 మంది పాల్గొన్నారులి

## గండిపల్లి గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తాం

**-హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్**



అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 26 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు నీరందిస్తామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ధర్మారం, పోతారం (జె), గుడాటిపల్లి, గండిపల్లి, కుందనవాణిపల్లి, బంజారాహిల్స్ తండా, పంచరాయి తండా, బోరింగ్ తండా తోపాటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతులకు మేలు చేసే పార్టీ అని అలాంటి పార్టీని గులాబీ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కు చెదరకుండా రైతులకు సాగునీరు అందుతుందని గుర్తు చేశారు. నేటి కేసీఆర్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులు నాణ్యత లోపించి కమిషన్లకు కక్కుర్తి పడి నిర్మించిన ప్రాజెక్టులు కూలిపోయే స్థితికి తెచ్చిన అసమర్థత కెసిఆర్ పాలనపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హుస్నాబాద్ కు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని ప్రజలకు వివరించారు. పదేళ్ల బారాస పాలనపై ప్రజలు నిరాశక్తి చూపుతున్నారని త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య, సింగిల్ విండో అధ్యక్షులు శివయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, గుడాడిపల్లి సర్పంచ్ రాజిరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు ఎగ్జిడి ఐలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్, బందారపు రాజయ్య, శ్రీనివాస్, భూక్య వెంకటేష్, భూక్య చంద్రు, గణేష్, భానోత్ వెంకటేష్, వినోద్, సారయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న రాజోలి మండలం తుమ్మిళ్ల గ్రామలలో ప్రచారం

**వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి**

**రాజోలి వైస్ యంపీపీ రవిరెడ్డి రేణుక**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్25/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోరుగా కొనసాగుతున్న రాజోలి మండలం తుమ్మిళ్ల గ్రామం లో అల్లంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజేయుడు ప్రచారం. వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి. రాజోలి వైస్ యంపీపీ రవిరెడ్డి రేణుక అనంతరం శనివారం అలంపూర్ నియోజకవర్గం లో రాజోలి మండలం తుమ్మిళ్ల గ్రామం లో వడ్డేపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి అధ్వర్యంలో తుమ్మిళ్ల గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరి ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి బలపరిచిన ఆలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,ఆ సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని,రైతుబందు,రైతు భీమా,కళ్యాణలక్ష్మి,ఆసరా పెన్షన్లు,ఒంటరి మహిళలకు,గీత,చేనేత కార్మికులకు పెన్షన్లు,పల్లే ప్రగతి,పట్టణ ప్రగతి,హరితహరం,దళిత బంధు,బీసీ బందు లాంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ తెలంగాణ అని,ఏకైక సీఎం కేసీఆర్ అని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడునీ భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిని చూసి ఓటివ్వండి

**ఎల్లారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి: జాజాల సురేందర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 25/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఓటేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బి.ఆర్ ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారు శ నివారం గాంధారి మండలంలోని రామల క్ష్మణపల్లి మాతుసంఘం పేట్ సంగం రాం పూర్ గడ్డ పెద్ద పోతంగల్ చిన్న పోతంగల్ తిమ్మాపూర్ గుడిమెట్ కరక్ వాడి గుడిమె ట్ మాధవపల్లి జుబ్బాడి గురుజాల్ వం డ్రికల్ గుర్జాల తాండ బ్రాహ్మణ పల్లి గ్రామా లలో ఆయన తన ప్రచారాన్ని నిర్వహించా రు ప్రచారానికివెళ్లిన ఆయనకుగ్రామాలలో గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున డప్పులతో మహిళలు బోనాల తో ఘన స్వాగతంపలికారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాయ ని బి ఆర్ఎస్ ను గెలిపిస్తే మళ్లీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇంకెన్నో అభివృద్ధి కా ర్యక్రమాలు చేపట్టడానికి వీలుంటుందని అ న్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రై తులకు కరెంటు కష్టాలు తప్పవనిఅన్నారు బి.ఆర్.ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు 3000 రూపాయలు అందిస్తామని గ్యాస్ సిలింద ర్ 400 కే అందిస్తామని రైతుబంధును ఎక రానికి16 వేలకు పెంచుతామని అన్నారు ఈ నెల 30న జరిగే ఓటింగ్ లో కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రా మాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు గ్రామస్తులు భారీసంఖ్యలో పాల్గొన్నా రు

## విజేయుడినీ భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- **అయిజ పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు**
- **ఇంటంటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది.**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్25/అక్షరం న్యూస్:-మండల పరిధిల విజేయుడినీ భారీ మెజారిటీతో గెలిపిద్దాం. అయిజ పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఇంటంటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. అయిజ మున్సిపాలిటీ వార్డు నంది బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి బలపరిచిన ఆలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,ఆ సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని,రైతుబంధు,రైతు భీమా,కళ్యాణలక్ష్మి,ఆసరా పెన్షన్లు,ఒంటరి మహిళలకు,గీత,చేనేత కార్మికులకు పెన్షన్లు,పల్లే ప్రగతి,పట్టణ ప్రగతి,హరితహారం,లాంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ తెలంగాణ అని,ఏకైక సీఎం కేసీఆర్ అని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడునీ భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ బహుమతిగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాజేష్,సి శివ,సోను చందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి

**విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం..**



మల్లారం గొల్లగూడెం గ్రామాలలో విత్రుత ప్రచారం....కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం..తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..ఖమ్మం/తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి విజయాన్ని ఆకాంక్షిస్తూ.. తల్లాడ మండలం మల్లవరం గొల్లగూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి మట్టా రాగమయి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు కటికి కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రి కృష్ణారావు, కిసాన్ సెల్లార్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, గ్రామ అధ్యక్షులు చెరుకూరి శ్రీను, గ్రామ ఉపాధ్యక్షులు కటిక కాంతారావు, తోట మురళి , ధనకొండ నరసింహారావు, దుగ్గిదేవర సీతారామయ్య, లక్ష్మి కోటయ్య, ముత్తిరెడ్డి, కాపా మహేష్, బొడ్డు భార్గవ్, తేలూరి బాలకృష్ణ, వెంకట కృష్ణారెడ్డి, చల్లా నాగయ్య, విలాసాగరం వెంకటేశ్వర్లు, అనిల్, ఎస్కే జమాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశానికే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ





- **24 గంటల నాణ్యమైన విద్యుత్తు**
- **ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయ కాలేజీలు ఏర్పాటు**
- **ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా కార్మికులకు ఉపాధి కల్పన**

రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్ 25 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం మూడో వార్డులో పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ-చక్రపాణి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈ 10 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు కృతజ్ఞతగా మానవ హారాన్ని ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తూ 2023 శాసనసభ ఎన్నికల్లో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కల్వకుంట్ల తారక రామారావుని మరోసారి అఖండ విజయంతో గెలిపించాలని పిలుపునిచ్చా రు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగారావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్య క్షులు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ...నాడు సమైక్య ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం ఎదుర్కొంటున్న వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా న్ని సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పది సంవత్సరాలలోనే తెలంగాణ రాష్ట్రం లో ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పరిపాలనను సాగించి దేశానికే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగాతెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్ది పారదర్శకమైన పాలన ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసారు. ముఖ్యంగా నాడు విద్యుత్ సరఫరా సరిగా లేక వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. స్వరాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల ద్వారా 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ను అందిస్తూ అటు వ్యవసాయ రంగం, పారిశ్రామిక తదితర రంగాల పురోగతికి కృషి చేశారు. ముఖ్యంగా సిరిసిల్ల లాంటి కార్మిక ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలుగా నిర్వహించే సాంచాలకు (మరమగ్గలుకు) నాణ్యమైన విద్యుత్ ను అందిస్తూ బతుకమ్మ చీరలు, ఆర్.వి.ఎమ్ క్లాత్ వంటి మొదలగు ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించారన్నారు.అంతేకాకుండ కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, మన ఊరు మనబడి, విదేశీ విద్య రుణాలు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా, నేతన్నకు బీమా, ఆరోగ్య లక్ష్మి, ఆసరా పెన్షన్లు, కంటి వెలుగు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, కాళేశ్వరం ప్రాజెక్ట్, ప్రభుత్వ మెడికల్ ఇంజనీరింగ్, వ్యవసాయ కాలేజీలు, రహదారుల ఏర్పాటు ఇలా అనేక అభివృద్ధి కార్య క్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దారు.అందులో భాగంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకారంతో వారిని గెలిపించిన సిరిసిల్ల ప్రాంత ప్రజలకు అత్యుత్తమ సేవలందించాలని తపనతో సిరిసిల్ల ప్రాంతంలో మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కేజీ టు పీజీ విద్య ప్రాంగణం, బైపాస్ రోడ్ల నిర్మాణం, కలెక్టరేట్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మినీ స్టేడియం, ట్యాంక్ బండ్ల ఏర్పాటు మన ఊరు మనబడి కార్యక్రమం మొదలగు కార్యక్రమాల ద్వారా పాఠశాలల అభివృద్ధి నాణ్యమైన విద్యను అందించడం, అఫరెల్ పార్క్ ఏర్పాటు, బతుకమ్మ చీరల ఆర్డర్ మొదలగు కార్యక్రమాల ద్వారా కార్మికులకు ఉపాధి చూపడం, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమం ఫలాలు పారదర్శకంగా ప్రజలకు అందించేలా అమూల్యమైన సేవలను అందించి సిరిసిల్ల నియోజకవర్గంకు జాతీయ స్థాయిలో ఒక ఆదర్శవంతమైన నియోజక వర్గంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చార న్నారు.

ఇంతటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి నేడు 2023 శాసనసభ ఎన్నికల్లో భాగంగా మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3000 రూపాయలు ఇవ్వనున్నారు, ఆసరా పింఛన్లను ఐదు వేలుకు, వికలాంగుల పెన్షన్ 6000కు పెంచి ఇవ్వనున్నారు, రేషన్ షాపు ద్వారా సన్నబియ్యంను, మహిళా సంఘాలకు కొత్త భవనాలను, ఆరోగ్యశ్రీ పరిమితిని 15 లక్షల వరకు పెంచనున్నారు, గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయలకే అందించనున్నారు, కెసిఆర్ బీమా ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలవనున్నా రు, రైతుబంధు సహాయాన్ని 16 వేల రూపాయలకు పెంచనున్నారు, ఇలా ప్రజా సంక్షేమం కోరి ఎన్నో మంచి పథకాలతో ముందుకు వస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ అండదండలుగా నిలిచి పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మూడవసారి ముఖ్యమంత్రి చేసేలా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థ కల్వ కుంట్ల తారక రామారావుని భారీ మెజారిటీతో గెలిపిం చాల్సిన బాధ్యత మనందరిపై ఉందనిఅన్నారు. అదేవిధంగా మన బంధుమిత్రు లతో వారి వారి ప్రాంతాలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కూడా గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి కృతజ్ఞ తలు తెలియజేస్తూ సిరిసిల్ల నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావుని భారీ మెజార్టీతో గెలిపిస్తామని నినాదాలు చేశారు.

# సుస్థిర పాలన కాంగ్రెస్‌కే సాధ్యం...రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్



- **శంషాబాద్ మండల పరిధిలో కాంగ్రెస్ ప్రచార హెూరు.**
- **అడుగడుగునా నీరాజనం పలికిన ప్రజానికం.**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 25/ అక్షరం న్యూస్ : సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. శనివారం శంషాబాద్ మండల పరిధిలోని గొల్లపల్లి, తొండుపల్లి, సిద్ధింతిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. అగుగడుగునా ఆడపడుచుల నీరాజనం, భారీ సంఖ్యలో ప్రచారానికి హాజరై జనవాహిని, రోడ్‌షో నిర్వహిస్తు గ్యారెంటీ కార్డులలో ఉన్న ప్రతి హామీని వివరిస్తు ప్రచారాన్ని కోనసాగించారు. ఆరు గ్యారెంటీ హామీలపై స్పష్టత ఇస్తూ ప్రచారంలో దైసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కరపత్రాలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే ప్రజలకు తెలుసు అని సుధీర్ఘంగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో నేడు భరోసా పెరిగిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు బొమ్మా, బోరుసు లాగా ఉంటూ ఒకరికొక్కరు మద్దతుగా ఉంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో టెర్రరిస్టుల కార్యకలాపాలను చెక్‌పెడుతున్నామని చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం ప్రత్యర్థి రాజకీయ నాయకులను, పౌరులను ఎన్‌కౌంటర్‌ల పేరిట చంపేస్తుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఏనాడో వదిలి వేసిందని ఆయన అరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ చేసి చూపిస్తుందన్నారు. ప్రతి మహిళలకు నెలకు 2500, ఫించన్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ తదితర హామీలను తూచాతప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్‌ను నమ్ముతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చే శారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ నియోజక ప్రజలు పోచారం శ్రీనివాస్ రెడ్డిని కోరుకుంటున్నరు

- బి. ఆర్. ఎస్. ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం.
- ప్రచారంలో పోచారం శ్రీనివాస్ రెడ్డీకు ప్రజల మద్దతు.
- అభివృద్ధి చేశాను మీ ఆశీర్వాదం కావాలి.
- కాంగ్రెస్ బీజేపీ పార్టీల వారు నాన్ లోకల్.
- నేను మీ వాన్ని ఆదరించి భారీ మెజారిటీ కల్పించండి.
- విద్య వైద్యంతో నియోజక వర్గం ప్రజలకు సేవాలు.
- గ్రామాల అభివృద్ధి తో ప్రజలకు సౌకర్యాలు.
- గ్రామ గ్రామాన వాడ వాడకు కారు జోరు.
- కార్యకర్తలతో బాన్సువాడ పట్టణం గులాబీ మాయం
- రాష్ట్ర ప్రజలు కేసిర్ పాలన కోరుకుంటున్నారు.
- పోచారం గెలుపుతో బాన్సువాడ అభివృద్ధి కి నిదర్శనం.



మద్నూర్ /నవంబర్ 25(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజక వర్గం లో ఎన్నికల ప్రచారంలో పోచారం శ్రీనివాస్ రెడ్డీ ముందంజలో ఉన్నారు. గ్రామ గ్రామాన వాడ వాడ లో గులాబీ జెండాలు చేతులో పట్టుకొని కార్యకర్తలు ప్రచారాన్ని ధూమ్ – ధామ్ గా నిర్వహించడం జరుగుతుంది. బి. ఆర్. ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డీ చేసినటువంటి అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు గ్రామాలలో ప్రజలు ఆకర్షతులై కారు వేగాన్ని పెంచడం జరుగుతుంది. గ్రామాలలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కు అభివృద్ధి ప్రదాతగా నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ మరియు బీజేపీ కు ప్రజలు నమ్మకుండా కేవలం కారు గుర్తుకే మన ఓటు అని తెలియజేయడం జరుగుతుంది. ఎన్నికల ప్రచారం లో పోచారం శ్రీనివాస్ రెడ్డీ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధి చెండటం జరిగిందని తెలిపారు. గ్రామాలలో మురికి కాలువలు, ప్రతి వాడ వాడ కు సిసి రోడ్లు, ఇంటింటికి ఉద్యహన వనం లాగా ఏర్పడే పచ్చని మొక్కల వలన ప్రకృతి వాలయాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. కేవలం బి. ఆర్. ఎస్. పార్టీ వలనే గ్రామాలు అభివృద్ధి చెండటం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఇక్కడి ప్రాంత వాళ్ళని కాకుండా ఇతర నియోజక వర్గాల నుండి తీసోకవచ్చి అభ్యర్థులుగా నిలబడటం జరిపించడం జరిగిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు గ్రామాలు అభివృద్ధి చెందాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మాటల తప్ప చేత తనం కాదని తెలిపారు. మరొాకరు బీజేపీ పార్టీ వారు ఉతప్ప లాగా మాటలే కానీ పేద ప్రజలకు చేసింది శూన్యం అని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ జి. ఎస్టీ. తో సామాన్య ప్రజలకు భారం వేసి వారి యొక్క కృషి, కష్టాన్ని పీకలగాటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను కోరకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఏరోడాలంటే బాన్సువాడ అభ్యర్థిగా మీ యొక్క ఆశీస్సులతో కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించాలని కోరారు. మీ యొక్క కారు గుర్తు ఆశీర్వాదం తో వరుసగా మూడవ సారి కెసిఆర్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి పనులు, విద్య, వైద్యం అభివృద్ధి పై ప్రత్యక దృష్టి పెట్టి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

కాంగ్రెస్ బీజేపీ పార్టీలను రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా నమ్మరని కేవలం తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారానే సాధ్యం అని తెలిపారు. బాన్సువాడ పట్టణం తో పాటు నియోజక వర్గంలోని మండలాల్లో ప్రతి ఒక్కరు అర్హులైన వారికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, కేవలం 500 రూపాయలకే గ్యాస్ అందించి పేద కుటుంబాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. వృద్దులకు పెన్షన్లు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందించి వారికీ ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం రైతుల పక్షాన వారికీ పెట్టుబడి పంట సాగు కొరకు రైతు బందు, రైతు భీమా, పండించిన పంటకు గిట్టుబాటు ధర, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1,00116 (ఒక లక్ష నూట పదహారు ) రూపాయల ఆర్థిక సహకారం, విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టితో పేద ప్రజలకు అందించిన సేవాలను గ్రామ ప్రజలకు తెలియ జేశారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి బాన్సువాడ నుండి భారీ మెజారిటీ కల్పించి బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రచార కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డీ తో పాటు ఆయా మండలాల కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండ నాపై గెలిచే దమ్ము బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులకు ఉందా...

- సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ సవాల్.
- ఖమ్మం టూ టౌన్ లో యర్రా.శ్రీకాంత్ విస్తృతంగా ప్రచారం..
- ప్రజల నుండి రోజురోజుకి సీపీఎం కి పెరుగుతున్న ఆదరణ..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)

ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండ నాపై

గెలిచే దమ్ము బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులకు ఉందా అన్ని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు.స్థానిక ఖమ్మం టూ టౌన్ లోని 41,42 డివిజన్లలో సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ప్రజలకు అభివాదం చేస్తూ ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సీపీఎం టూ కార్యకర్తలు పూలమాలలతో పూలువేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతూ బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి భయంతో ప్రజలకు ఓటుకి నోటు ఇచ్చి అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.ఖమ్మంలో సీపీఎం అధ్వర్యంలో నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పోరాడింది సీపీఎం అన్ని, టూ టౌన్ లో మామిళ్ళగుడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త

బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అన్ని అన్నారు.ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు.నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు.మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఒట్టేయండి అన్ని ఆయన పిలుపునిచ్చారు.ఏనాడూ ప్రజా సమస్యలపై స్పందించని, పోరాడని బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్దులు ఎన్నికలలో డబ్బుతో అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నారని,ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండ నాపై గెలిచే దమ్ము బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులకు ఉందా అన్ని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. ఖమ్మంజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్,టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ మరియు సిపిఎం నాయకులు జిల్లా ఉపేందర్,వెంకన్న, బేబీ, వీరభద్రం, హుస్సేన్ నాయకులు నాగరాజు, రమేష్, బిక్షం,సాగర్. తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావుకు సంపూర్ణ మద్దతు తెలిపిన జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)

జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ కార్యాలయంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా మాట్లాడుతూ

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. లౌకిక రాజ్యం ప్రజాస్వామ్యం, మన చట్టాలు, మన వ్యవస్థలు ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుడదని కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. వన్ టౌన్ అధ్యక్షులు అబ్దుల్ మలిక్ మాట్లాడుతూ జమాఅతె ఇస్లామి హింద్ ఒక స్వచ్ఛంద సంస్థ అని దేశంలో 75 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా పనిచేస్తుందని, తెలంగాణ సాధించటంలో జమాఅతె ఇస్లామి హింద్ కీలక పాత్ర పోషించిందని అన్నారు. అనంతరం టూ టౌన్ అధ్యక్షులు అబ్రార్ అలీ డిమాండ్లను చదివి వినిపించారు ప్రస్తుత షాదీఖానాను పూర్తి హంగులతో పూర్తి చేయాలని, కొత్తగా మంజూరైన షాదీఖానాను వెంటనే పనులు ప్రారంభించాలని, ఎన్టీఆర్ సర్కిల్ నుండి రఘునాథపాలెం వరకు స్మశాన వాటిక ముస్లింకు లేదని కావున దీని మంజూరు చేయాలని, ఈద్గాలకు ప్రహరీ గోడల నిర్మించాలని కమేల ప్రదేశాన్నివెంటనే ముస్లింల అభివృద్ధికి ఉపయోగించాలని, వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని , డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ముస్లింల ప్రాధాన్యత పెంచాలని, చిన్న, చిన్న వ్యాపారస్తుల సమస్యలను పరిక్షించాలని ంకోరారు. త్రీ టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ నగరంలో ఉన్న సమస్యలను చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ గెలిచిన వెంటనే ఈ డిమాండ్స్ ను పరిక్షిరిస్తానని, అందరికి అందుబాటులో ఉంటానని, ముఖ్యంగా ముస్లిం మైనార్టీ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. నాకు మద్దతు తెలిపిన జమాఅతె ఇస్లామి హింద్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సభ్యుల ఖలిల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్, అబ్దుల్ ముజీబ్ ,యూసఫ్ షరీఫ్, అబ్దుల్ రజాక్, గౌస్ ,షెక్ మలిక్, షెక్ ఇలియాస్, అబ్దుల్ లతీఫ్, నిజాముద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు ఆమెర్, కార్యదర్శి మతిన్, యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం, కాంగ్రెస్ నాయకులు చోటే బాబా, లతీఫ్ ,అష్రేఫ్,అజీమ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి..

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 25 (అక్షరం న్యూస్):

హుస్నాబాద్ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అని,హుస్నాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి ప్రజలను అభ్యర్థించారు. శనివారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 9 ఏండ్లుగా చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు ప్రాతినిధ్యం వహించే సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజక వర్గాలు మాత్రమే అభివృద్ధి చెందాయని, తెలంగాణ రాష్ట్రంలో మూడు నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని ప్రశ్నించారు.కరోనా కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం లో ఉన్న బిజెపి మన రాష్ట్రంలో ఉచిత బియ్యం, కరోనా టీకాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. లిక్కర్ స్కామ్ చేసిన కెసిఆర్ బిడ్డ ఆ లిక్కర్ ను తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చి బెల్ట్ షాపులు నడుపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కేవలం లిక్కర్లోనే అభివృద్ధి చెందిందని ఎద్దేవా చేశారు. లిక్కర్ ద్వారా వచ్చిన డబ్బులతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ఘనత కేవలం కేసీఆర్ కే దక్కిందని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రజాకార్ల పాలన వస్తుందని, బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఒక్క అవకాశం ఇవ్వండని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని ప్రజలను కోరారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే పరిస్థితి రావద్దని.. ఒక్కసారి ఆలోచించి ఓటు వేయమని ప్రజలను వేడుకున్నాడు. గెలిచిన 6 నెలల్లోనే అభివృద్ధికి శ్రీకారం చుడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, దొంగల కొమరయ్య, మాచర్ల కుమారస్వామి, గుండెల్లి శ్రీనివాస్, గోదల సంపత్, శ్రీ రామోజీ శ్రీనివాస్, గుండు సారయ్య, దొంగల వేణు, అంబిర్ కవిత, బండారి కరుణాకర్, పెద్ది శివ, పిల్లి రవీందర్, అయిత సాయి, బొల్లంపల్లి శ్యామ్, నోముల బిక్షపతి, భైరవుని మహేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎస్పి ని గెలిపిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

**బీఎస్పీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జంపయ్య**



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 25/అక్షరం న్యూస్:–

రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న దళిత బహుజనుల ఓట్లతో గత 70 ఏళ్లుగా అధికారాన్ని అనుభవిస్తున్న అగ్రవర్ణాల నేతృత్వంలో పాలక ప్రతిపక్ష పార్టీలు దళిత బహుజనులకు చేసిన మేలు ఏమి లేదని బహుజన సమాజ్ వాది పార్టీ ములుగు నియోజక వర్గ అభ్య ర్థి భూక్య జంపన్న ఆరోపించా రు,శనివారం కొత్తగూడ మండ లంలో బీఎస్పీ ఎన్నికలప్రచారం లో పాల్గొన్న జంపన్న మండల కేంద్రం లో జరిగిన కార్నర్ మీ టింగ్ లో మాట్లాడుతూ దేశం లో 95 శాతంగా ఉన్న దళిత బహుజనులను అధికారానికి రానీయకుండా 5 శాతం ఉన్న అగ్రవర్ణాల వారు కుట్ర పూరితం గా వ్యవహరిస్తున్నారనిజంపన్న ఆరోపించారు,ఉత్తరప్రదేశ్ రాష్టంలో బెహన్ మాయావతి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలోని దళిత బహుజ నులతో పాటు అగ్రవర్ణ పేదల జీవితాల్లో మార్పులు వచ్చాయ ని,వారికి నాణ్యమైన విద్య వై ద్యంతో పాటు అభివృద్ధి ఫలా లు సమానంగా అందయన్నా రు,తెలంగాణ బీఎస్పీ సారధి డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ గురుకుల సొసైటీ కార్యదర్శిగా ఉండి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ పాఠశాలల్లో విప్లవాత్మకమైన మార్పులు తేవడం వల్ల ఆ పాఠశాలల్లో జవాబు దారీతనం ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ఆహారం అందుతుం దని ఫలితంగా గురుకుల పాఠ శాలల నుంచి విద్యార్థులుఎన్నో ఉన్నత శిఖరాలను అధిరో హి స్తున్నారని జంపన్న తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో మార్పు రావా లంటే ప్రజలు ఈ సారి బీఎస్పీ కి అవకాశం ఇవ్వాలని బీఎస్పీ ఎన్నికల చిహ్నమైన ఏనుగు గుర్తు పై ప్రజలు అధికసంఖ్యలో ఓటు వేసి గెలిపించాలని జంప న్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో 90 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బీఆర్ యస్ లో చేరిక..



కండవ కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా మదన్ లాల్

ఖమ్మం/ వైరా నవంబర్ 25 (అక్షరంన్యూస్)వైరా మున్సిపాలిటీ పరిధిలో 1 వార్డు లో కాంగ్రెస్ పార్టీ నుండి 40 కుటుంబాలు అ వార్డు కౌన్సిలర్ మరికంటి దేడి కుమారి ఆధ్వర్యంలో బీఆర్ యస్ లో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో చేరిక.మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డు లో నాజిమా ,కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమం అభివృద్ధి పథకాలు అమలు చూసి బీఆర్ యస్ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ 7,8 వార్డు లో మదన్ లాల్ ప్రచారం..



**నిండు నీళ్ళ బిందెలు తో గడప గడపలో మహిళలు స్వాగతం..**

ఖమ్మం/వైరా నవంబర్ 25 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7 ,8 వార్డులలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను పెద్ద ఎత్తున స్వాగతం పలికారు , ఈ ప్రచారంలో పలు పార్టీలకు చెందిన వారు మదన్ లాల్ సమక్షంలో పార్టీలో చేరారు.

ప్రచార పర్వంలో అడుగడుగున మదన్ లాల్ కు ప్రజలు మద్దతు తెలిపారు ,8 వార్డులో ప్రచారంలో పాల్గొన్న మదన్ లాల్ కు వార్డులోని మహిళలు నిండు త్రాగునీరు బిందెలతో గడపగడప వద్ద నుంచొని పూలతో రోడ్లపై పాదాభివందనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చి ప్రతి ఇంటికి నాలా ద్వారా త్రాగునీరు అందిస్తున్నారని ఇలా త్రాగునీరు అందించడం ద్వారా మహిళలు కష్టాలు తొలగిపోయాయని అన్నారు.మదన్ లాల్ గెలుపు ప్రతి ఒక్కరికి ఎంతో మలుపుని ఆయన గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మహిళలు తెలిపారు. మదన్ అన్న రాకతో ఒక్కసారిగా ఎనిమిదో వార్డులో జనసంద్రంగా మారింది ప్రతి ఇంట మా అన్న మదనన్న అంటూ నిండు నీళ్ల బిందెలతో రోడ్లపై పాదాభివందనం చేస్తూ స్వాగతం పలకటం చూసిన మదన్ లాల్ నా అక్క చెలల్లు ఇలాంటి స్వాగతం పలకడానికి చూసి మాట్లాడుతూ సమయంలో భావోద్వేయనికి గురయ్యారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం

అయిన తర్వాత ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించవలసిన చాలా ఉన్నాయని అవి అన్నీ కూడా కేవలం బిఆర్ తో సాధ్యమని అన్నారు.ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి మీరు నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని మదనాలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డల ఆదరించండి మీలో ఒకడిగా ఉంటాను..

- అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను..
- వ్యవసాయం పండగల చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్..
- విప్పలమడక లో మదన్ లాల్ కు మద్దతు తెలిపిన తెలుగుదేశం..
- ఎన్నికల ప్రచారం లో మదన్ లాల్..

ఖమ్మం/వైరా నవంబర్ 25 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ శనివారం వైరా మండలంలో తాటిపూడి, కోష్టాల, జింకలగూడం, విప్పలమడక నార్పనేనిపల్లి, గౌండ్ల పాలెం, పూసలపాడు, సిరిపురం ,పుణ్యపురం, స్టేజి పినపాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో మదన్ లాల్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి నుదుట కుంకుమ దిద్ది మా అన్న మదనన్న గెలవాలని ఆశీర్వదించారు. అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ మీ బిడ్డల మీలో ఒకటిగా ఉంటున్నాను నిరంతరం నియోజకవర్గంలో తిరుగుతూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ

ఆపద వస్తే నేనున్నాను అనే విధంగా మీలో

ఉన్న నన్ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పంపడం జరిగిందని ,ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని అన్నారు.

50 సంత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఏమి చేయలేదు. తెలంగాణ రాష్ట్ర రాకమందు పరిస్థితి ఏ విధంగా ఉంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత



అభివృద్ధి ఏవిధంగా ఉంది ఒక్కసారి గమనించాలని ప్రజలను కోరారు. నిరంతరం కరెంటు సరఫరా జరుగుతూ ఉంటే మూడు గంటలు కరెంటు చాలు రైతన్నకని కాంగ్రెస్ మాయమాటలు చెబుతుందని ,మూడు గంటలు కరెంటుతో వ్యవసాయా పంటలు పండుతాయ అని ప్రశ్నించారు. రైతు కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు అభివృద్ధి ధ్యేయంగా వ్యవసాయ రంగానికి పెద్దపెట్టవేస్తున్నారని అందులో భాగంగా ఉచిత కరెంటు ఏర్పాటు, రైతుబంధు ,రైతు బీమా పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు, దళితుల అభివృద్ధి కోసం ఆర్థికంగా నెలదొక్కునే అందుకు దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, వైరా నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందుతుంది, ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముచ్చటగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వైరా నియోజకవర్గ దళిత బంధువు పైలెట్ ప్రాజెక్టుగా మారుతుంది అని తెలిపారు.

ఈ ప్రాంత రైతులు వ్యవసాయ పంటలు సాగు చేసి సాగునీరు అందక పది రోజులు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ తో రైతుల పంటలు పరిస్థితి వివరించడం జరిగిందని స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక టీఎంసీ నీరును వైరా రిజర్వాయర్ కు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆయకట్ట భూముల చివరి వరకు సాగునీరును బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని చెప్పే తెలిపారు. ఎన్నికల సమయంలో మయ వాగ్దానాలతో వారంటీ లేని గ్యారెంటీ లతో వచ్చే నాయకులను నమ్మొద్దని ,ఎన్నికల వరకే వారు కనిపిస్తారు తప్ప ఎన్నికలు అయిపోయిన తర్వాత చూడటానికి కూడా కనిపించని అలాంటి నాయకులు కావాలా నిరంతరం మీలో ఒకటిగా ఉండే నాయకుడిని నేను కావాలని అని మదన్ లాల్ ప్రజలను అడిగారు. మరోసారి వైరా నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం కల్పించేందుకు అందరు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని మదన్లాల్ కోరారు ..ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**విప్పలమడక లో మదన్ లాల్ కు తెలుగుదేశం నాయకులు మద్దతు..**

ఎన్నికల ప్రచారం లో విప్పాలమడక వచ్చిన

వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు తెలుగుదేశం నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మదన్ లాల్ తెలుగుదేశం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జెట్పీటీసీ ప్రియాంక - రామకృష్ణ నిశ్చితార్థ వేడుకకు హాజరై, ఆశీర్వదించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**నూతన వధూవరుల కుటుంబాలతో కలిసి మాట్లాడి, శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ నామ**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో శనివారం రఘునాధ పాలెం జెట్పీటీసీ మాలోత్ ప్రియాంక – రామకృష్ణ నిశ్చితార్ధ వేడుకలు జరగగా, బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపి, దీవెనలు అందజేశారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులతో కూడా నామ మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని,శుభాశీస్సులు అందజేశారు. బోయినపల్లి కృష్ణమూర్తి, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తో పాటు నూతన వధూవరుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం...



ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్) ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి మరియు సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ స్వతంత్ర సంఘాల కాపరులు సి.ఎస్.ఐ సంఘాల కాపరులు సిఎస్.ఐ. పాస్టర్స్ తో ఆత్మీయ సమ్మేళనం. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పువ్వాడ అజయ్ కుమార్ హాజరైనారు. స్థానిక ఖమ్మం నగరంలో పల్లా కిరణ్ నివాసం ఎస్.పి ఆఫీస్ రోడ్ నందు పాస్టర్స్ తో ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం నియోజకవర్గం లోని ఎనిమిది (8) పాస్టర్స్ ఫెలోషిప్స్ ప్రెసిడెంట్స్ %ఄ% కార్యవర్గ సభ్యులు మరియు సి.ఎస్.ఐ సంఘాల పాస్టర్స్ పాల్గొన్నారు. అన్ని సంఘాలవారు పువ్వాడ అజయ్ కుమార్ కి పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దఫాలుగా నేను గెలవడానికి క్రైస్తవ సమాజం అండగా నిలవడం ఒక కారణం. ఈ పది సంవత్సరాలు గా వారిని అన్ని విధాలా అండగా వున్నాను. చర్చిలకు స్థలాలు కేటాయించిన విషయంలో కానీ, కరోనా సమయంలో కానీ, మత సామరస్యం కాపాడడం లో గాని, క్రైస్తవులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడం లో గాని, సి.ఎస్.ఐ సంఘాలకు కమ్యూనిటీ హాల్ కట్టించే విషయంలో కానీ ,చర్చిల యొక్క స్థలాలు కాపాడడం లో గాని నేను పూర్తిగా అండగా వున్నాను అని చెప్పి మద్దతు కోరారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ క్రైస్తవులందరూ అజయ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో రె.వేదరత్నం, రె. విశ్వం, జె.సుధాకర్ , పాస్టర్ జ్యోజి , పాస్టర్ వి.సత్యం , పాస్టర్ సామ్యెల్ , పాస్టర్ కె.బాబురావు , పాస్టర్ ఎం.శేఖర్ బాబు , బిషప్ లాజరెస్ , పాస్టర్ ఎ.జగన్ , పాస్టర్ బాలస్వామి , రెవ సామేలు , రెవ ప్రభాకర్ మరియు పాస్టర్స్‌లు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాస్టర్ డి. రవీందర్, సిహెచ్ .రాజా , దారా ప్రవీణ్ , పవన్, తదితరులకు పల్లా కిరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కేసీఆర్ కు అండగా నిలవాలి..

- కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు..
- ఓటర్లతో నామ ముఖాముఖి..
- మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించాలి.
- వైరాలో ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం..
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

శనివారం ఉదయం వైరా మున్సిపాలిటీ పరిధిలో లో పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి వైరా పట్టణం లోని బ్రాహ్మణ పల్లి ,బోడేపూడి కాలనీలు, 7, 8 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఇంటింటికి వెళ్లి ఓటర్లతో ముఖాముఖి ప్రత్యేకంగా కలిసి మాట్లాడి , మదన్ లాల్ ను గెలిపించాలని కోరారు .ఈ సందర్భంగా కాలనీలో సైడ్ మురుగు కాల్వలను , ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నామ పరిశీలించారు . ఈ సందర్భంగా స్థానిక ఓటర్లను ముఖాముఖి కలుసుకొని ప్రత్యేకించి మాట్లాడి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో ఆశీర్వదించాలని నామ నాగేశ్వరరావు కోరారు.

కేసీఆర్ కు అండగా నిలవాలి.. ఈ సందర్భంగా జరిగిన రోడ్డు షోలో ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ వార్డు సభ్యులు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తనకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారని,వారికి రుణపడి ఉంటానని చెప్పారు.తాను కొన్ని ఇళ్లు తిరిగానని, ఏదో ఒక పథకం కింద లబ్ది పొందుతూనే ఉన్నామని ఓటర్లు చెప్పారని తెలిపారు.. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో మేలు చేస్తున్న కేసీఆర్ కు అండగా ఉండి, గెలిపించా లన్నారు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని ,గెలిచేది మదన్ లాలేనని , మూడోసారి సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు ప్రభుత్వ%శీ% ఏర్పడగానే బ్రహ్మాండంగా మేనిఫెస్టోను అమలు చేసుకుందామని చెప్పారు .ఎన్నికలప్పుడు వచ్చి మోసపు మాటలు చెప్పేవారిని నమ్మొద్దని ,వారు పరిపాలించే రాష్ట్రాల్లో అమలు చేయడం చాతగాని పథకాలను ఇక్కడి కొచ్చి చేస్తామంటున్నారని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు . దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి సాధించిన కేసీఆర్ కుఅండగా ఉండి, పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు,మద్దెల రవి,మహిళ అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి,,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు,కౌన్సిలర్ లు వనమా విశ్వేశరావు, మాదినేని సునీత ప్రసాద్, దారేల్లి కొటయ్య,దారేల్లి పవిత్రకూమరి,చల్లాగోండ నాగేశ్వరరావు,తడికమల్ల నాగేశ్వరరావు. మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, జెట్పీటీసీ నంబూరి కనక దుర్గ, ఎంపీపీ వేల్పుల పావని, జడ్పీ కోప్షన్ లాల్ మహమ్మద్, డాక్టర్ కాపా మురళి కృష్ణ, మాదినేని దుర్గ ప్రసాద్, మరికంటి శివ, ఏదునురి శ్రీనివాస్ రావు,భుమాత క్రిష్ణా మూర్తి, కొత్త వెంకటేశ్వర్లు,మోరంపూడి ప్రసాద్ రావు,చిలక కోటయ్య, మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, కో ఆప్షన్స్ సభ్యుడు బీబా,అప్పం సురేష్, ముల దుర్గా ప్రసాద్, పణితి సురేష్,ఏనుగు హనుమంతరావు, యంద్రతి గోపాలరావు, నందిగామ మనోహర్, విలసాగరం నరేష్, మంచికంటి అప్పారావు,నల్లగొండ నాని,పొలురి రాము ,నామ సేవ సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రజలు గెలవాలి..ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి..

- సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించండి..
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం /వైరా నవంబర్ 25 (అక్షరంన్యూస్)

అక్రమంగా సంపాదించిన డబ్బుతో అవకాశవాద రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జెండాలు మార్చే పిరాయింపు దారులను ఓడించాలని, ఎన్నికల్లో ప్రజలు గెలవాలని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, సిపిఐ(ఎం)కు ఓటు వేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుందని, ప్రజలు గెలుస్తారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పోలిట్ బ్యూరో సభ్యురాలు తనికెళ్ళ నుంచి వైరా వరకు కామ్రేడ్ బృందా కారత్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నరసయ్య ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులు, కూలీలు, ప్రజలందరి సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఉందని అన్నారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గ్యారెంటీ లేని వాళ్లను గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ నింపాలని, సాగునీటి కోసం, మద్దతు ధరల కోసం పోరాడుతున్న సిపిఐ(ఎం) గెలిపిస్తే గోదావరి, కృష్ణా జలాలు వైరా రిజర్వాయర్ కు తీసుకువచ్చి పంటలు ఎండిపోకుండా రెండు పంటలు పండే విధంగా చూసే బాధ్యత సిపిఎం పార్టీ తీసుకుంటుందని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేస్తే బయట పోరాడుతామని, అసెంబ్లీలో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో మాట్లాడలేని వారికి, రోడ్లమీద పోరాటం చేయలేని వారికి ఓట్లు వేస్తే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భూక్యా వీరభద్రంకు ప్రజా సమస్యల పైన పోరాడిన అనుభవం ఉందని, గిరిజనులు, రైతులు, కార్మికులు, కూలీలు, పేద ప్రజల సమస్యల మీద పోరాడుతున్న పోరాట యోధుడు భూక్యా వీరభద్రం అని కొనియాడారు. భూక్యా వీరభద్రంను గెలిపిస్తే పార్టీ ఫిరాయించడని, ఎమ్మెల్యే గిరిని అమ్ముకోడని, ప్రలోభాలకు లొంగడని, పైరవీలు చేయడని హామీ ఇచ్చారు. పోడు పోరాటంలో ఆరు నెలలు చర్లపల్లి జైలులో నిర్బంధించినా భయపడకుండా తిరిగి వచ్చి మళ్ళీ ఎర్రజెండా పట్టుకున్నాడని, లాఠీ దెబ్బలకు భయపడడని, ప్రజలకోసం జైలుకు వెళ్ళడానికైనా, ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడతాడని అన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజల సమస్యల పైన నిత్యం రాజీలేని పోరాటం చేస్తున్న తనను ప్రజలు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధమ్ము, ధైర్యం ఉందని, తనను గెలిపిస్తే ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో మాట్లాడుతానని, బయట పోరాడుతానని హామీ ఇచ్చారు. ప్రజల తరఫున నికరంగా నిలబడి నిజాయితీగా పోరాడుతున్న తన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, ప్రముఖ విద్యావేత్త ఐవీ రామణారావు, కొణిజర్ల, జూలూరుపాడు మండల కార్యదర్శులు చెరుకుపల్లి కుటుంబరావు, యాసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణం 9వ వార్డులో దూసుకెళ్తున్న "కారు" ప్రచారం

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 25 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం 9వ వార్డు సర్దాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మంత్రి కేటీ రామారావు ఎమ్మెల్యేగా అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మణిపోస్ట్ ప్రజలకు అర్థం అయ్యేవిధంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆనందం వ్యక్తం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కేటీఆర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఇంటింటికి వచ్చి మీకు అధి చేస్తాం ఇది చేస్తాం అని మాయ మాటలతో ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి విజయ డంకారాగం. వేములవాడ త్రివర్ణ పథకమయం..

- దొరల తెలంగాణ పోయి ప్రజల తెలంగాణ వస్తుంది.
- కాంగ్రెస్ ఏర్పడ్డ వెంటనే 6 గ్యారెంటీలను అమలుపరుస్తాం.
- కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ను గెలిపించాలి.
- కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.
- వేములవాడలో జనసంద్రమైన రాహుల్ గాంధీ బహిరంగ సభ.



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, నవంబర్ – 25 (అక్షరం న్యూస్): వేములవాడ పట్టణంలో అసెంబ్లీ ఎన్నికలసందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభకు కాంగ్రెస్అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీమాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.బీఆర్ఎస్ సర్కారు ప్రజల కళలను నాశనం చేసిందని, విద్యార్థుల భవిష్యత్తునుపక్కనపెట్టి కుటుంబ భవిష్యత్తును చూసుకుందని అన్నారు. కాంగ్రెస్ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు.మహాలక్ష్మి, రైతు భరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య వికాసం, ఆరుగ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. పదేళ్లుగాకేసీఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి డబ్బులను బయటకు తీసి ప్రజలకుపంచుతామన్నారు. నరేంద్ర మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శించారు.తెలంగాణ ప్రభుత్వ అవినీతిలో ఇద్దరూ భాగస్వాములనే అన్నారు. మోదీ ప్రభుత్వంతన ఎంపీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిందని, నా ఇంటిని కూడా ఖాళీచేసేందుకు పూనుకుందని మండిపడ్డారు. దేశ సంపదను ప్రధాని మోదీ తనస్నేహితులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక రెండులక్షల కొలువులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికిఓటుతో బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలోకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు రెండు లక్షల ఉద్యోగాలుఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జాబ్ క్యాలెండర్ ప్రకారంఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో పేదలకు హామీ ప్రకారం ఇల్లుకట్టించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో, మిషన్ భగీరథలో కుంభకోణాలుజరిగాయని ఆరోపించారు. రైతుల భూముల దోపిడీకి పాల్పడ్డారని, దేశంలోనేఎక్కువ నిరుద్యోగం తెలంగాణలో ఉందన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలుజరుగుతున్నాయని.. ఇంత జరుగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలరుణమాఫీ 24 గంటల్లోపు చేస్తామన్నారు.

## వందమంది కేసీఆర్‌లు వచ్చినా మధిర గేటును కూడా తాకలేరు...

- కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క కౌంటర్
- మధిర కాంగ్రెస్ విజయభేరి
- బహిరంగ సభలో కెసిఆర్ పై భట్టి ఫైర్...
- 78 స్థానాల్లో కాంగ్రెస్ అఖండ విజయం..



ఖమ్మం/ తల్లాడ మధిర నవంబర్ 25 (అక్షరంన్యూస్ )

వందమంది కేసీఆర్‌లు వచ్చినా మధిర గేటును కూడా తాక లేరు అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మధిరలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. .. 'మధిర పోరాటాల గడ్డ. కేసీఆర్ మొన్న ఇక్కడ సభ పెట్టి ఇక్కడ భట్టి విక్రమార్క గెలవడని చెప్పారు. ఒక్క కేసీఆర్ కాదు వందమంది కేసీఆర్‌లు వచ్చినా మధిర గేటును కూడా తాకలేరు. కెసిఆర్ ఖబర్దార్. మధిరలో 50 వేల మెజార్టీతో గెలుస్తా. కేసీఆర్, కేటీఆర్ ఉడత ఊపులకు మధిర ప్రజలు భయపడరు' అని దీటుగా బదులిచ్చారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలందరికీ ఇండ్లు ఉద్యోగాలు ఇంటి స్థలాలు నీళ్లు వస్తాయని ఆశపడ్డాం కానీ 10 సంవత్సరాలుగా ప్రజల సంపదలు టిఆర్ఎస్ పాలకులు ప్రజలకు దక్కకుండా పందికొక్కుల్లాగా తిని అన్యాయం చేశారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో దొరలు ఓడి ప్రజలు గెలవాలని అన్నారు. ప్రజల సంపదను దోపిడీ చేస్తున్న దొరల ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచి ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి ప్రభంజనంలో వీస్తున్నదని 78 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుస్తున్నారని వెల్లడించారు.మధిర నియోజకవర్గం ప్రజలు ఈ రాష్ట్రానికి దశా దిశా దిక్సూచిగా నిలిచి రాబోయే ప్రభుత్వంలో కీలక భూమిక పోషించే వ్యక్తిని, వేసిన ఓటుకు విలువ తీసుకొచ్చే వారిని ఎన్నుకుంటారని చెప్పారు. మధిర ప్రజలు వేసే ఓటు ఈ రాష్ట్రానికి ఉద్యోగం ఇచ్చేదిగా ఉండాలని, రైతులకు మద్దతు ధర నిర్ణయించేదిగా ఉండాలన్నారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశానని చెప్పారు. ఈ పాదయాత్రలో ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆరు గ్యారెంటీ ల హామీలను తీసుకువచ్చామని వివరించారు. అలాగే ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తుందో వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే కాంగ్రెస్‌కే ఓటాయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారం వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.

## తెలంగాణలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే..

- ఆరు గ్యారంటీలు తప్పనిసరిగా అమలు ..
- ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది ...
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ



ఖమ్మం/ తల్లాడ మధిర నవంబర్ 25 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ యే నని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా చెప్పారు. ఖమ్మం జిల్లా పరిధిలో భాగంగా మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలు ఆమె పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ కోసం ప్రజలు ఎంతగా పోరాడారో తనకు తెలుసునని సోనియాగాంధీ తన దృష్టికి తెచ్చారని ప్రియాంక గాంధీ చెప్పారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని సోనియా చెప్పారు.బలమైన ప్రభుత్వం వచ్చి ఉంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరేవన్నారు.తెలంగాణ సంపదను ప్రజలకు పంచే ప్రభుత్వం వస్తుందని ప్రజలు ఆశపడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు తప్పనిసరిగా అమలు చేసే బాధ్యతను తీసుకుంటామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు.

రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని కేసీఆర్ సర్కార్ అమలు చేయలేదని ప్రియాంక గాంధీ విమర్శించారు.రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ఆలోచిస్తుందని ప్రియాంక గాంధీ చెప్పారు. ప్రశ్నా పత్రాల లీకేజీతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ఆమె ప్రశ్నించారు. పేపర్ల లీకులతో తమ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగాలు లేవని ప్రియాంక గాంధీ చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే బాగు పడ్డారని ప్రియాంక గాంధీ విమర్శించారు.పెరిగిన నిత్యావసర ధరలతో మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల బాధలను బీఆర్ఎస్ సర్కార్ పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు.తెలంగాణ సంపదను పంచుకోవడంలో బీఆర్ఎస్ నేతలు నిమగ్నమయ్యారని ప్రియాంక గాంధీ విమర్శించారు.దేశంలో ప్రజలే నాయకులన్నారు. ప్రజల కంటే అతీతులు అన్నట్టుగా మోడీ, కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ప్రియాంక గాంధీ విమర్శించారు.కేసీఆర్ ఆలోచన,బుద్ధి బాగా లేదని ప్రియాంక గాంధీ విమర్శించారు. కేసీఆర్ బుద్ధి ఏమిటో తెలుసా అని ఆమె ప్రశ్నించారు.తన సోదరుడి మాదిరిగానే భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారన్నారు. పాదయాత్ర నిర్వహించిన భట్టి విక్రమార్కను అభినందిస్తున్నట్టుగా ప్రియాంక గాంధీ చెప్పారు.ప్రజలు సత్యాన్ని ఎప్పుడూ గుర్తిస్తారని ఇందిరా గాంధీ చెప్పేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ కు అధికారంలో ఉండాలనేది కోరిక అని ఆమె చెప్పారు. తన కుటుంబం కోసం అధికారంలో ఉండడంతో పాటు సంపదను పోగేసుకోవడమే కేసీఆర్ లక్ష్యమని ప్రియాంక గాంధీ విమర్శించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ను తరిమికొట్టండి..

- పదేళ్ల పాలనలో భ్రష్టు పట్టించారు.
- కాంగ్రెస్ వస్తేనే ఉద్యోగాలు వస్తాయి..
- అధికారంలోకి రాగానే కేలండర్ విడుదల చేస్తాం..
- తెలంగాణాలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి..
- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ

ఖమ్మం /తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)



అవినీతి అక్రమాలలి కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ వాద్రా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి తప్ప వేరే ఎవరికైనా ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రియాంకా గాంధీ ప్రశ్నించారు.శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటన లో బాగంగా ఖమ్మం నగరంలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ఉద్యోగాలు రావాలంటే బీఆర్ఎస్‌ను అధికారం నుంచి తప్పించాలని ఆమె అన్నారు. తెలంగాణలో రైతులు, ఆడబిడ్డలు, యువత ఉద్యమిస్తేనే తెలంగాణ వచ్చిందని ప్రియాంకా గాంధీ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భ్రష్టు పట్టించారన్నారు. ప్రజల కలను నిర్వీర్యం చేసింది, ప్రజల చేతిలో తెలంగాణాను గుంజుకుంది అని ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు, యువతకు ఉపాధి లేదు. మహిళలకు రక్షణ లేదు, ఇలాంటి బీఆర్ఎస్ ప్రభుత్వం అవసరమా? అందుకే కాంగ్రెస్ రావాలి, మార్పు రావాలి, అని ప్రియాంక నినదించారు.రైతుల రుణాలు మాఫీ చేసే ప్రభుత్వం కావాలి, ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కావాలి, మహిళలకు రక్షణ కల్పించే ప్రభుత్వం కావాలి, అందరికీ ఇళ్లు కట్టించే ప్రభుత్వం కావాలని, వాటిని కాంగ్రెస్ మాత్రమే సాధించగలదని ప్రియాంకా గాంధీ వివరించారు. కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రాజస్థాన్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, కర్ణాటకలోనూ ఉద్యోగాల భర్తీకి కృషి జరుగుతోందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ కేలండర్ విడుదల చేస్తామని, ఎన్ని ఉద్యోగలను భర్తీ చేస్తున్నాం, దరఖాస్తుల ఆఖరి తేదీ, పరీక్ష తేదీ, ఫలితాల తేదీ ముందుగానే వెల్లడి చేస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు.ఇక తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావని, అప్పులు పేరుకు పోయాయని, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీచేస్తామని, భూమి లేని రైతులకు ఏటా రూ.12,000 ఇస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇక రైతుల భూములను తెలంగాణ ప్రభుత్వం కొల్లగొడుతోందని, భూ మాఫియా చెలరేగిపోతోందని, ఈ అక్రమాలను అడ్డుకుంటామని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.ఇక మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతం అని, పిల్లల ఆరోగ్యం, కుటుంబ సమస్యలతో తల్లడిల్లిపోతున్నారని, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, వైన్ షాపులు పెరిగిపోయాయని, మహిళల ఆర్థిక ఇబ్బందులు తీర్చేందుకు నెలకు రూ.2,500లు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని, పిల్లల చదువుకు ప్రతి విద్యార్థికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తామని, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. మహిళలకు రాష్ట్వవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. తెలంగాణాలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరం, కాల్వొడ్డు, పెద్దతండా, నాయుడుపేట, నాయుడుపేట క్రాస్ రోడ్, వరంగల్ క్రాస్ రోడ్ వరకూ ప్రియాంక రోడ్ షో జరుగనుంది. ప్రియాంక గాంధీ కి స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు, సీపీఐ, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ద తండా, నాయుడుపేట ప్రాంతాలు జనంతో కిక్కిరిసిపోయాయి. ప్రియాంకా గాంధీని చూసేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు రోడ్లపై బారులుతీరారు. నాయుడుపేట క్రాస్ రోడ్డులో కార్నర్ మీటింగ్‌లో ప్రియాంకా గాంధీ ప్రసంగించనున్నారు. ప్రియాంక గాంధీతో పాటు ఓపెన్ టాప్‌లో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భట్టివిక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. ప్రియాంక ప్రచార రథంపై ప్రయాణిస్తు డాన్సులు వేశారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు మరికొంత మంది నేతు ప్రచారం రథంపై ఉన్నారు. ఆ రథంపై ప్రియాంక గాంధీతో పాటు లంబాడా మహిళలు కూడా ఉన్నారు. పాలేరు నియోజకవర్గం లోని ఖమ్మం రూరల్ మండలం నాయుడు పేట లో ప్రియాంక గాంధీ రోడ్డు షోలో భాగంగా ప్రియాంక వేసిన డ్యాన్స్ వైరల్ అవుతోంది. వారితో పాటు ప్రచారం రథంలో లంబాడా మహిళలు తమ సంప్రదాయ దుస్తుల్ని ధరించి..చేతిలో బిందెలు పట్టుకుని డ్యాన్సులు వేస్తు ప్రయాణించారు. అదే వాహనంపై ప్రయాణిస్తున్న ప్రియాంకా గాంధీ లంబాడా మహిళలతో కలిసి డ్యాన్సులు వేశారు.ఆమె డ్యాన్స్ కు పొంగులేటి చప్పట్లు కొడుతు ఉత్సాహ పరిచారు. ప్రియాంక గాంధీ డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో వైలర్ అవుతోంది. అత్యంత కోలాహలంగా జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఉత్సాహానికి ఊరేగింపులో కాంగ్రెస్ నేతలు..కార్యకర్తలు ఇనుమడించిన ఉత్సాహంతో కేరింతలు కొట్టారు.

## ప్రజాస్వామ్య పరిపాలన కాంగ్రెస్ కే సాధ్యం..

- నియంత, ప్రజాకంఠకుడు కేసీఆర్ ను గద్దె దింపాలి..
- చేసేది చెప్పేది లేదు, చెప్పింది చేసేది లేదు
- రోజుకొక మాట, పూటకొక ప్రకటన చేస్తున్న కేసీఆర్ కుటుంబం..
- తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్,
- ఈబీసీ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి



ఖమ్మం /తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసేది చెప్పేదిలేదు, చెప్పింది చేసేది లేని నియంత అని ఆయనను గద్దెదించి, ప్రజాస్వామ్య పరిపాలన అందించగలిగే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్, ఈబీసీ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుమారుడు కేటీఆర్, కూతురు కవిత, మేనల్లుడు హరీశ్ రావ్ పూర్తిగా నైరాశ్యంలోకి వెళ్ళి రోజుకొక మాట పూటకో ప్రకటన చేస్తున్నారని విమర్శించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి అన్నివర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నియంతలా పాలన సాగించిన కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ఓటమి భయంతో పాలనలో చేయలేని అనేక వాగ్దానాలు ఇప్పుడు చేస్తున్నారని రవీందర్ రెడ్డి దుయ్యబట్టారు. రైతులకు రైతుబంధు ఇస్తున్నామని చెప్పి వందల ఎకరాలున్న రాజకీయ నాయకులు, బడా భూస్వాములు, బడా వ్యాపారులు, బడా కాంట్రాక్టర్లకు వేలకోట్లు అప్పనంగా ఇచ్చారని, నిజమైన రైతులకు అన్నిరకాల సబ్సిడీలు ఎత్తివేసి రైతుల నడ్డివిరిచిన కేసీఆర్ రైతులకు ఋణవిముక్తి చేయలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షలు ఋణవిముక్తి ఒకేసారి చేస్తామంటూ ప్రకటిస్తే, లక్ష రూపాయలు సరిగ్గా మాఫీ చేయని కేసీఆర్ మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కేసీఆర్ మోసాన్ని పసిగట్టాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిపాలన అందించగలిగే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలచి, ఖమ్మం జిల్లాలోని మిత్రపక్షం కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుతో పాటు జిల్లాలో తొమ్మిది నియోజకవర్గాలలో పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులందరినీ గెలిపించాలని రవీందర్ రెడ్డి కోరారు. కేసీఆర్ ప్రభుత్వం స్టీరింగ్ ఓవైసీ చేతుల్లో ఉంటే గేర్, బ్రేకులు అమిత్ షా చేతుల్లో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు అన్నారు. 2014, 2018లో ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి ముస్లింల ఓట్లు గుండుగుత్తగా వేయించుకొని వారికి ఎలాంటి న్యాయం చేయలేదని విమర్శించారు. 119 స్థానాల్లో ఒక్కచోట మాత్రమే అవకాశం ఇచ్చారని అదికూడా ఓడిపోయే సీటే నన్నారు. ముఖ్యమంత్రి ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అబద్ధపు, అసంబద్ధ వాగ్దానాలు చేశారని, అలాగే ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా ముస్లింలకు రిజర్వేషన్ల పరంగా మాట్లాడలేదని, రాజకీయంగా కూడా ఎలాంటి అవకాశాలు కల్పించలేదని ఆరోపించారు.

ఈ సమావేశంలో రైతు సేవాసమితి నాయకులు చిలకమర్రి రాంరెడ్డి, బిసి సేవాసమితి నాయకులు బొమ్మపాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో భారీగా కాంగ్రెస్ పార్టీ లో చేరికలు...

ఖమ్మం/ వైరా నవంబర్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి కాలనీలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లగట్ల బాబు సారధ్యంలో 30 కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు ప్రభుత్వం అధికారంలో వస్తే 100 రోజులు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ నాయకులు నల్లగట్ల బాబు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తోటపల్లి కృష్ణ, నగేష్, తడికమల్ల బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలేరు లో శీన్నన గెలుపు కోసం 100 కిలోమీటర్లు పాదయాత్ర...

శీన్నన రావాలి...దోపిడి పాలనా పోవాలి

కుంచం బిక్షం




ఖమ్మం/ తల్లాడ నవంబర్ 25 (అక్షరంన్యూస్)

సిపిఐ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామానికి చెందిన కుంచెం బిక్షం సిపిఐ మండల కౌన్సిల్ సభ్యుడు....... శనివారం.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం భైరవునిపల్లిన గ్రామ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయం కు (100) కిలో మీటర్లు పాదయాత్రను సిపిఐ గ్రామ కార్యదర్శి పోలంపల్లి నారాయణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భైరవునిపల్లి సర్పంచ్ పెద్దపాక గురవమ్మ, ఎంపిటిసి మరికంటి ఉమారాణి, సిపిఐ కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోళ్ళ శ్రీనివాస్, నాయకులు మరికంటి రమేష్ గండు సైదులు ఆలేటి మహేష్ గోపి ఉపేందర్ పెద్దబాక ముత్తయ్య పోలంపల్లి శ్రీను పెద్దపాక నాగరాజు మహిళా లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609